Email:prajamantalu@gmail.com www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 126

పేజీలు - 8 వెల - రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

శుక్రవారం 03, నవంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## స్వప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్న జంపాగ్‌లు



2లో..

### ఒకే లక్ష్యంతో ముందుకు సాగితే లక్ష్యం

# మీ ముంగిట్లో

- కెసిఆర్ జీవితమే ఒక ఉదాహరణ
- గిరిజన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సక్సెస్ మిట్‌లో మంత్రి కెటిఆర్



హైదరాబాద్,నవంబర్2 : ఒకే లక్ష్యంతో ముందుకు సాగితే విజయం వరిస్తుందని, దీనికి సీఎం కేసీఆర్ జీవితమే ఉదాహరణ అని మంత్రి కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మారుమూల ప్రాంతంలో పుట్టారని, ముంబైలోని షాపూర్జి పల్లోంజీ కాంపెనీలో కాంట్రాక్టులు చేశారని చెప్పారు. రాజకీయాల్లో ప్రవేశించిన మొదట్లో సింగిల్ విండో ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారన్నారు. అయినా పట్టుదలతో రాజకీయాల్లో కొనసాగారని తెలిపారు. ఆర్వాత ఎన్నికల్లో గెలిచి మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోలేదని వెల్లడించారు. హైదరాబాద్ పార్క్ హయత్‌లో గిరిజన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సక్సెస్ మీట్‌లో మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గిరిజన పారిశ్రామిక వేత్తలను చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. ఏ కులంలో పుట్టామనేది ముఖ్యం కాదని, అవకాశాలను అందిపుచ్చుకోవడం ప్రధానమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటున్నదని చెప్పారు. భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు కావాలన్నారు. ఎస్టీ ఆంత్రప్రెన్యూర్స్ కోసం ప్రత్యేకంగా ఉత్పత్తుల పార్కు పెడతామని చెప్పారు. చాలా ఎత్తుకు మిగతా 3లో..

# ఎన్నికల్లో ఆలోచించి ఓటేయండి

- మీ ఓటుతోనే ఐదేండ్ల భవిష్యత్ ఉంది
- కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కరెంట్ కష్టాలు
- కరెంట్ ఉత్పత్తిలో మనది మిగులు రాష్ట్రం
- యాదాద్రి పవర్ ప్లాంట్‌తో మరో 4వేల మెగావాట్లు వస్తాయి
- కర్నాటకలో కూడా 24 గంటలు ఇవ్వడం లేదు
- దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి మనదగ్గరే ఉంది
- చెప్పుడు మాటలు విని మోసపోతే గోస తప్పదు
- మిషన్ భగీరథ బ్రహ్మాండంగా విజయవంతం చేసాం
- బాల్కొండ ఆశీర్వాద సభలో సీఎం కెసిఆర్ పిలుపు



నిజామాబాద్,నవంబర్2 : తెలంగాణ రాష్ట్రంలో కరెంట్ కొరత రానే రాదు.. మిగులు రాష్ట్రంగా కాబోతున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. అలాగే తెలంగాణలో ఇస్తున్న 24 గంటల కరెంట్ ఎక్కడా ఇవ్వడం లేదన్నారు. అధికారం దక్కిన కర్నాకటలో కూడా కాంగ్రెస్ ఇవ్వడం లేదని గుర్తించాలనిఅన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల్లో నిలబడ్డ వ్యక్తి గురించే కాదు.. ఆ అభ్యర్థి వెనకున్న పార్టీ చరిత్ర చూడాలి అని కేసీఆర్ సూచించారు. అలవోకగా, ఆషామాషీగా ఓటు వేస్తే కిందమీద అవుతుంది. మంది మాటలు పట్టుకుని మారువానం పోతే మళ్లొచ్చే వరకు ఇల్లు కాలిపోయిందని అన్నట్టు ఆగమాగం అయిపోతది. కాబట్టి ఓటు చాలా విలువైంది.. దాని ప్రభావం ఐదేండ్ల భవిష్యత్‌పై ఉంటది కాబట్టి జాగ్రత్తగా వాడాలి. అన్ని వర్గాలను ఆదుకునే ప్రయత్నం చేశాం. సమస్యలన్నింటిని పరిష్కారం చేసుకున్నాం అని కేసీఆర్ తెలిపారు.రాష్ట్రంలో ఏ మారుమూల పల్లె అయినా, ఆదిలాబాద్‌లో గోండు బిడ్డలకు కూడా మంచినీళ్లు అందుతున్నాయని కేసీఆర్ పేర్కొన్నారు. మిషన్ భగీరథ బ్రహ్మాండంగా విజయవంతం చేసుకున్నాం. కరెంట్ సమస్య కంప్లీట్ చేసుకున్నాం. యాదాద్రి పవర్ ప్లాంట్ అందుబాటులోకి వస్తే ఇంకో 4 వేల మెగావాట్ల విద్యుత్ మనకు వస్తుంది. మిగులు రాష్ట్రంగా కాబోతున్నాం. కరెంటో కొరత రానేరాదు. ఎవరికి రాని, ఎవడు యేట్లే పడని, గంగల పడని, తెలంగాణకు మాత్రం ఆ కొరత రాదు. రానివ్వదు కేసీఆర్ ఎట్టి పరిస్థితుల్లో అని సీఎం తేల్చిచెప్పారు. ధరణి వచ్చాక భూముల పంచాయితీలు తగ్గాయని కేసీఆర్ చెప్పారు. నూటిలో ఒకరిద్దరికి సమస్య ఉంటే పరిష్కరిస్తాం. 17 రాష్ట్రాల్లో బీడీ కార్మికులు ఉన్నారు. ఏ రాష్ట్రంలో కూడా పెన్షన్ ఇవ్వడం లేదు. కానీ తెలంగాణలో మాత్రం బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్నాం. దీని గురించి బీడీలు చుట్టే బిడ్డలు ఆలోచించాలి. ప్రభుత్వ వైఖరి, పార్టీ వైఖరి గురించి. పోటీలో ఉన్న పార్టీకి మెదడు ఎలా పని చేస్తదో, ఏమో ఆలోచిస్తదో విచారించాలి. ఏ రాష్ట్రం కూడా బీడీ కార్మికులకు పెన్షన్ ఇవ్వట్లేదు. బాల్కొండ, ఆర్మూర్ ఈ ప్రాంతాల్లో బీడీ కార్మిక బిడ్డలు ఆలోచించాలి. బీడీ కార్మికులకు రేపు ఐదు వేల పెన్షన్ రాబోతోంది. మీ ఒక్క ఓటు కూడా ఇంకో పార్టీకి పడొద్దు. ఆ విధంగా కార్యకర్తలు ప్రచారం కూడా చేయాలి అని కేసీఆర్ సూచించారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు విలువైందని సీఎం కేసీఆర్ అన్నారు. వజ్రాయుధంలాంటి ఓటును ఉల్టా వినియోగిస్తే కిస్మత్‌ను బదలాయిస్తుందని.. భవిష్యత్‌ను కిందమీద చేస్తుందని ప్రజలను హెచ్చరించారు. 'నేను చెప్పే నాలుగుమాటలపై గ్రామాల్లో చర్చ పెట్టాలి. ఏది నిజమో కాదో తేల్చాలి. ఓటు అనేది.. ఈ ప్రజాస్వామ్య దేశంలో మీ దగ్గరున్న విలువైన వజ్రాయుధమే ఓటు. దాన్ని ఉల్టా వినియోగిస్తే మీ తలరాతను కిందమీద చేస్తుంది. ఐదేళ్ల భవిష్యత్తు కిందిమీది చేస్తుంది.

## కాళేశ్వరం కరెప్షన్‌రావు కెసిఆర్



- సరైన జాగ్రత్తలు తీసుకోకపోవటంతో కుంగిపోయిన మేడిగడ్డ ప్రాజెక్టు
- మేడిగడ్డ పరిస్థితికి సిఎం కెసిఆరే కారణం : రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,నవంబర్2 : ముఖ్యమంత్రి కేసీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ అంటే కాళేశ్వరం కరెప్షన్‌రావు అనే పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యలు చేశారు. నాసిరకం పనులతో వేల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని మండిపడ్డారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోయాయన్నారు. 25వ పిల్లర్ నుంచి 1వ పిల్లర్ వరకు పూర్తిగా కుంగిపోయిందని తెలిపారు. పిల్లర్స్ రెండున్నర ఫీట్లు కుంగిపోయిందని అధికారులే స్వయంగా చెబుతున్నారన్నారు. మేడిగడ్డ సగం ప్రాజెక్టు కూల్చాల్సిన పరిస్థితి ఏర్పడిందని.. మిగతా సగం ప్రాజెక్టు పరిస్థితి కూడా సాంకేతిక నిపుణులు పరిశీలిస్తే తప్ప ఏంటనేది తెలుస్తుందన్నారు. ప్రాజెక్టు నిర్మాణం చేసిన ఎల్ అండ్ టీ కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. సంబంధిత ఇంజనీర్లు, సీడీఓపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. కేసీఆర్ కుటుంబం అవినీతికి కాళేశ్వరం ప్రాజెక్టు బలైపోయిందన్నారు. గుడినీ గుడిలో లింగాన్ని దిగమింగిన కేసీఆర్‌ను తెలంగాణ సమాజం శిక్షించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాపం పండింది... కేసీఆర్ అవినీతి కుండ మిగతా 3లో..

## కెసిఆర్ సొంత డిజైన్లతో కాళేశ్వరానికి ముప్పు

- మేడిగ్గ కుంగడానికి ఆయన నిర్ణయాలే కారణం
- ఇంజనీర్లు రూపకల్పన చేయడకపోవడమే ప్రమాదం
- లక్షకోట్లు ఖర్చు చేసివుంటే నాసిరకం పనులెందుకు
- అవినీతికి పరాకాష్టగా కాళేశ్వర్ ప్రాజెక్ట్ నిర్మాణం
- మేడిగ్గను పరిశీలించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ



జయశంకర్ భూపాలపల్లి,నవంబర్2 : కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి చేసిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఆరోపించారు. లక్ష కోట్ల రూపాయలతో కాళేశ్వరం కట్టామని గొప్పలు చెప్పుకున్న...కేసీఆర్ సర్కార్ అవినీతి, డొల్లతనం మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్ల కుంగుబాటుతో బట్టబయలైందని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి కేటాయించిన డబ్బులు మిగతా 3లో..

## కాళేశ్వరంతో ప్రజాధనం లూటీ

### అవినీతికి కేరాఫ్‌గా ప్రాజెక్ట్ నిర్మాణం

### కెసిఆర్ సర్కార్‌పై అశోక్ చౌహన్ విమర్శలు

హైదరాబాద్,నవంబర్2 :కాళేశ్వరం పేరు చెప్పుకొని బీఆర్ఎస్ పార్టీ ఓట్లు దండుకుంటుందని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చౌహాన్ ఆరోపించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని అన్నారు. గురువారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ...రోజురోజుకీ కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరుగుతోందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని అన్నారు. రాహుల్‌గాంధీ కాళేశ్వరం సందర్శన వెళ్లిన తర్వాత అనేక నిజాలు బయటపడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం లాగా ఉపయోగపడుతోందన్నారు.. కమిషన్ల కోసం కాళేశ్వరం అంచనాలను పెంచారు. కాంగ్రెస్ పార్టీ మొదలుపెట్టిన అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాజెక్టును బీఆర్ఎస్ పార్టీ కాళేశ్వరంగా మార్చింది. కాళేశ్వరంపై విమర్శలు చేస్తున్న బీజేపీ ఎలాంటి విచారణ చేయడం లేదని, దీంతో బిఆర్ఎస్,బిజెపిల బంధం గుర్తించాలని అన్నారు. మిగతా 3లో..

## బీజేపీ మూడో జాబితా విడుదల

- అంబర్‌పేట్‌లో కృష్ణయాదవ్‌కు అవకాశం
- బాబూమోహన్‌కి ఆందోల్ నుంచి టికెట్ కేటాయింపు
- తీవ్ర నిరాశలో బండా కార్తీకరెడ్డి, విక్రమ్ గౌడ్
- టికెట్ ఆశించి భంగపడ్డ ఇరువురు నేతలు

31స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించని బీజేపీ


మిగతా 3లో..

## ప్రజానాడి




# నేడు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్

- నేటి నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- 13న నామినేషన్ల పరిశీలన..15 వరకు ఉపసంభరణ
- 30న పోలింగ్..3న కౌటింగ్..అదేరోజు ఫలితాల ప్రకటన
- నామినేషన్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు



హైదరాబాద్,నవంబర్2 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన మైన నామినేషన్ల పర్వం శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. శుక్రవారం ఉదయం నోటీఫేషన్ విడుదలతో వెంటనే నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కోసం శుక్రవారం ఉదయం భారత ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయనున్నది. అదే రోజు నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నది. అభ్యర్థులు నామినేషన్ లు వేసేందుకు మూడో తేదీ నుండి 10 తారీకు వరకు అవకాశం ఉంది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ నవంబర్ 10 కాగా, నామినేషన్ల పరిశీలన – నవంబర్ 13న జరుగనుంది. నామినేషన్ల ఉపసంహారణకు చివరితేదీ నవంబర్ 15 కాగా,నామినేషన్ కేంద్రాలకు 100 మీటర్ల వరకు 144 సెక్షన్ విధించారు. కేవలం ఐదు మంది మాత్రమే నామినేషన్ కేంద్రాల వద్దకు రావాల్సి ఉంటుంది. నవంబర్ 30న పోలింగ్ నిర్వహించి డిసెంబర్ 3న ట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. ఎన్నికల ప్రక్రియకు ముందే ఎగ్జిట్ పోల్‌లను కేంద్ర ఎన్నికల సంఘం నిషేధించింది. అన్ని నియోజకవర్గాల్లో యంత్రాంగం నామినేషన్ ప్రక్రియకు జిల్లా వ్యాప్తంగా నామినేషన్ సెంటర్లను సిద్ధం చేసింది. రెవెన్యూ, పోలీస్ శాఖ సమన్వయంతో పటిష్ఠమైన భద్రతతో నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నామినేషన్ పత్రాలు విధి విధానాలపై రాజకీయ నాయకులకు ,పార్టీ ప్రతినిధులు ముందస్తుగానే అవగాహన కార్యక్రమాలు కల్పించారు. అభ్యర్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకునేందుకు కేంద్రాల్లో అధికారులు సహాయక మిగతా 3లో..

## మీ సేవలో అంకితమైన 'కొప్పుల ఈశ్వర్'ను ఆశీర్వదించండి



- ప్రజాస్వామ్య బద్ద పరిపాలన-చరిత్ర చూసి ఓటేయ్యాలి
- ముఖ్యమంత్రి కేసీఆర్

(రామ కిష్టయ్య సంగన భట్ల.)

ధర్మపురి నవంబర్ 02(ప్రజా మంటలు) : ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమైనదని అది ప్రజల తలరాతలను మార్చే సాధనమని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. గత దశాబ్ద కాలంగా ధర్మపురి నియోజకవర్గాన్ని అన్నీ విదాల అభివృద్ధి చేస్తున్న, కొప్పుల ఈశ్వర్ ను మళ్ళీ ఆశీర్వదించి శాసన సభకు పంపాలని, ఆయన సేవలు రాష్ట్రానికి అవసరమని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కోరారు. గురువారం సాయంత్రం ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో సీఎం కేసీఆర్ ప్రసంగిస్తూ... ప్రజల హక్కులను కాపాడేదే నిజమైన ప్రభుత్వమని ప్రజల హక్కులను పరిరక్షించడం కోసమే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం జరిగిందని అన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్య బద్ద పరిపాలన సాగుతున్న ఓటర్లలో ఇంకా పరిణతి రాకపోవడం శోచన్యం అన్నారు. ఎన్నికలలో పార్టీల పక్షాన అభ్యర్థులు పోటీ చేయడం అత్యంత సహజమని అయితే ఓటు వేసే ముందు వ్యక్తి అలాగే అభ్యర్థిని బలపరుస్తున్న పార్టీ చరిత్రను తెలుసుకొని ఓటు వేయాలని హితువు పలికారు. గెలిచే అభ్యర్థులు వారిని నిలబెట్టిన పార్టీల ప్రాతిపదికగా ప్రభుత్వాలు ఏర్పడతాయని అందుకే ఓటు వేసే ముందు అభ్యర్థుల పూర్వపరాలను గమనించాలని కోరారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిన వ్యక్తిగా రాష్ట్ర ప్రగతి లోను అవే కృషిని కొనసాగిస్తున్నామని, దశాబ్దాల ఇతర పార్టీల పాలనకు భారతీయ రాష్ట్ర సమితి పరిపాలనకు తేడా ప్రజలు గమనిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం విషయంలో 15వ స్థానంలో ఉంటే ప్రస్తుతం 3.18లక్షల్తో దేశంలో ప్రథమ స్థానానికి చేరుకున్నదన్నారు. రైతుబంధు రైతు బీమా గురించి గత పాలకులు ఆలోచించిన పాపాన పోలేదన్నారు. రాష్ట్రంలో త్రాగునీరు సాగునీరు నిరంతర విద్యుత్ సరఫరా రెసిడెన్షియల్ పాఠశాలలో ఒక్కటేమిటి అన్ని మిగతా 3లో..

prajamantalu daily pages (03-11)_vasyatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 11/3/2023 7:21 AM Page 2



## టిక్కెట్లు విషయంలో నమ్మించి మోసం చేశారు : నారాయణ



హైదరాబాద్,నవంబర్2 : చెన్నూరు టికెట్ వ్యవహారంపై సీపీఐ నేత నారాయణ అసహనం వ్యక్తం చేశారు. నిశ్చితార్థం అయిన తర్వాత అందమైన అమ్మాయి గానీ, అబ్బాయి గానీ దొరికితే లగేస్కుని పోవడం వ్యక్తి జీవితంలో అక్కడక్కడా జరగొచ్చేమో.. మరి వ్యవస్థను కాపాడే తాజా రాజకీయా లలో కూడా జరిగితే ఎలా? అంటూ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశిస్తూ ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. విపక్షాల పొత్తులో భాగంగా కొత్తగూడెం, చెన్నూరు టికెట్లను సీపీఐకి కేటాయించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే పెద్దపల్లి మాజీ ఎంపీ, బీజేపీ నేత వివేక్ బుధవారం హస్తం గూటికి చేరారు. దీంతో ఆయన కుమారుడు వంశీ.. చెన్నూరు ఆశావహుల జాబితాలో ఉన్నారు. వంశీకే టికెట్ ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే నిర్ణయించినట్లు తెలుస్తున్నది. నేపథ్యంలో సీపీఐ నారాయణ ట్వీట్ చేశారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచెన్న లక్ష్మారెడ్డి ఇంటిలో ఐటి అధికారులు సోదాలు




రంగారెడ్డి,నవంబర్2 : మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచెన్న లక్ష్మారెడ్డి ఇంటిలో గురువారం తెల్లవారుజామున ఐటి అధికారులు సోదాలు చేపట్టారు. రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, బహదూర్గుడా గ్రామ శివారులోని లక్ష్మారెడ్డి ఫామ్ హౌస్‌పై ఐటి అధికారుల సోదాలు నిర్వహిస్తున్నారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ సోదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో సెక్యూరిటీ సిబ్బంది కేఎల్ఆర్ ఇంట్లోకి ఎవరిని అనుమతించడంలేదు. సమాచారం తెలుసుకున్న లక్ష్మారెడ్డి అనుచరులు, కార్యకర్తలు భారీగా ఇంటివద్దకు చేరుకుంటున్నారు. అలాగే బాలాపూర్‌లోని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ టిక్కెట్ ఆశావహురాలు, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాతానర్సింహారెడ్డి ఇంట్లో ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. గురువారం తెల్లవారుజామున 5గంటలకు చేరుకుని పారిజాత కుమార్తె ఫోన్ స్వాధీనం చేసుకున్న అధికారులు? సోదాలు జరుపుతున్నారు. ప్రస్తుతం పారిజాతానర్సింహారెడ్డి తిరుపతిలో, ఆమె భర్త నర్సింహారెడ్డి ఢిల్లీలో ఉన్నారు.

## ఖమ్మంలో అరాచక పాలన : పొంగులేటి



ఖమ్మం,నవంబర్2 : బీఆర్ఎస్ అభ్యర్థి రెండుసార్లు శాసనసభ్యుడిగా పని చేసి ప్రజలను అనేక ఇబ్బంది పెట్టారని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలు చేశారు. గురువారం ఖమ్మంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాజీ ఎంపీ మాట్లాడుతూ ఎన్నికలు రాగానే ఆయన గురిగింజను అంటున్నారని ఆయన ఏ సామాజిక వర్గం దగ్గరకు వెళ్తే ఆ సామాజిక వర్గం వాడిగా చెప్పుకునే మనస్థత్వం ఆయనదని విమర్శించారు. అటువంటి వ్యక్తిని ఎన్నుకుంటే ఖమ్మంలో అరాచక పాలన కొనసాగుతుందన్నారు. తుమ్మల వారిపై వీరిపై కేసులు పెట్టమని ఏ రోజు అధికారులను ఆదేశించలేదని చెప్పుకొచ్చారు. అరాచక పాలన నడిపే వ్యక్తి కావాలా?, అభివృద్ధి చేసే వ్యక్తి కావాలా? అని ప్రశ్నించారు. ఇదే జిల్లాకు వచ్చి ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కేసీఆర్ చాలా అవాకులు పేలారని మాజీ ఎంపీ మండిపడ్డారు

## సిఎం కెసిఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంలా మారింది : రాహుల్



జయశంకర్ భూపాలపల్లి,నవంబర్2 : బీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్ కుటుంబానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంలా మారిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. గురువారం ఆయన మేడిగడ్డకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితి ప్రత్యక్షంగా చూశానన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఒకటేనని రాహుల్ అన్నారు. ఆ పార్టీలన్నీ బీఆర్ఎస్‌కు అనుకూలంగానే పని చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మీకు ఇచ్చిన హామీలు నెరవేరస్తామన్నారు. దొరల సర్కారును పారదోలి ప్రజల సర్కార్ ను ఏర్పాటు చేయాలని కోరుతున్నానని రాహుల్ పేర్కొన్నారు.

## తిరుమల ఘటనపై రోజాపై విమర్శలు

తిరుమల,నవంబర్2 : మంత్రి రోజా.. తాను చెప్పిందే వేదం.. తాను చేసిందే శాసనం అనుకునే టైప్. ఇక తిరుమల వెంకన్న సన్నిధికి నెలకు ఒకసారైనా వెళ్లి రావడం గత కొంతకాలంగా ఆనవాయితీ అయిపోయింది రోజాకు.వెళితే వెళ్లారు కానీ ఆలయ పవిత్రతను కాపాడాలి కదా. పైగా దేవుడిపై అపారభక్తి అని.. వెంకన్నకు నమస్కరించనిదే తన దినచర్య ప్రారంభం కాదని చెబుతుంటారు. అలాంటి రోజా శిలువ గుర్తును తన మెడలో వేసుకున్న పర్సనల్ ఫోటోగ్రాఫర్‌తో తిరుమలలో హల్‌చల్ చేశారు. గొల్ల మండపం వద్ద సదరు ఫోటోగ్రాఫర్‌తో ఫోటోలు తీయించుకుని మురిసి పోయారు. ఇక రోజా దర్శనానికి వెళ్లడంతో సదరు ఫోటోగ్రాఫర్ అక్కడున్న మీడియా వారితో కాసేపు మాట్లాడాడు. ఆ సమయంలో వారంతా అతని మెడలోని శిలువ గుర్తుని చూసి అవాక్కయ్యారు. విషయాన్ని గమనించిన సాధారణ భక్తులు సైతం మండిపడుతున్నారు. మంత్రికి సంబంధించిన వ్యక్తి అయితే మాత్రం నిబంధనలకు పాతరేస్తారా? అంటూ ఫైర్ అవుతున్నారు.

### తెలంగాణ ఎన్నికలకు ఇతర రాష్ట్రాల ఐఏఎస్, ఐపీఎస్ అధికారలను

## ఎన్నికల పరిశీలకులుగా కేంద్ర ఎన్నికల సంఘం




హైదరాబాద్,నవంబర్2 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ శుక్రవారం విడుదల కానుంది. అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభమవుతాయి. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల ఐఏ ఎస్, ఐపీఎస్ అధికారలను ఎన్నికల పరిశీలకులుగా కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. సాధారణ పరిశీలకులుగా 67 మంది ఐఏఎస్ అధికారులు, 39 మంది ఐపీఎస్ అధికారులను పోలీస్ పరిశీలకులుగా నియమించింది. వీరంతా ఈ నెల 10 నుంచి రంగంలోకి దిగనున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రేపు విడుదల కానుంది. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి నామినేషన్లు ప్రారంభం కానున్నాయి. ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ నెల 5న ఆదివారం సెలవు కావడంతో నామినేషన్లు స్వీకరించరు. ఈ నెల 10న నామినేషన్ల గడువు ముగియనుంది. 13వ తేదీన అభ్యర్థుల నామినేషన్లను పరిశీలిస్తారు. 15వ తేదీ వరకు నామినేషన్ ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అదే రోజు తుది జాబితాను ప్రకటిస్తారు. ఈ నెల 30న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడుతాయి.

# స్వప్రయోజనాల కోసంపార్టీలు మారుతున్న జంపింగ్ జంపాగ్‌లు

- చివరి నిమిషంలో గోడ దూకుతున్న నేతలు
- గోడదూకే నేతలతో మూడు పార్టీలకు తలనొప్పులు
- ఆశించిన టిక్కెట్లు రాకపోవటంతో వేరే పార్టీలకు మారుతున్న వైనం
- మూడు పార్టీలకు పెద్దస్థాయిలో ఓటు బ్యాంకుకు దెబ్బ



హైదరాబాద్,నవంబర్2 : తెలంగాణ ఎన్నికల్లో చిత్ర విచిత్రలు చోటుచేసుకుంటున్నాయి. ఉదయం ఒక పార్టీ కండువా కప్పుకున్న నేతలు సాయంత్రం కల్లా ఆపార్టీలో ఉంటాడనే నమ్మకం లేకుండాపోయింది. దీంతో తెలంగాణ బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మూడు పార్టీలకు వీరి తీరుతో తీవ్ర తలనొప్పిగా మారింది. పార్టీలను నమ్ముకుని ఉండి ఎంఎల్ఏ టిక్కెట్లు తమకే వస్తాయనికొని చివరకు ఆశించిన చోట్ల టిక్కెట్లు రాకపోవటంతో వేరే పార్టీలకు మారుతున్నారు. దీంతో అప్పటి వరకు వారితో ఉన్న కార్యకర్తలు అయోమయంలోకి పడిపోతున్నారు. మొన్నటి వరకు వేరేపార్టీలకు వ్యతిరేకంగా పనిచేస్తూ ఆ పార్టీ నేతే పార్టీ మారిన తరుణంలో ఆయనతోపాటు వెళ్లి పనిచేయాలా లేకపోతే పార్టీని నమ్ముకుని అదే పార్టీలో ఉండాలే అర్థం కావటం లేదు. ఇది తెలంగాణలో చిన్నచిన్న నాయకులే పెద్ద నాయకులు సైతం ఇదే విధంగా మారారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని పార్టీ పట్టించుకోవటం లేదని బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిపోయారు. దీంతో పెద్దస్థాయిలో జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, మాజీ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు సైతం ఆయన వెంటే వెళ్లారు. అదే విధంగా బిజెపి పార్టీలో చేరిన వివేక్ కూడా ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరారు. అదే విధంగా మల్కాజిగిరి ఎంఎల్ఎ మైనంపల్లి హన్మంతరావు తన కుమారుడికి టిక్కెట్ ఇవ్వలేదని బిఆర్ఎస్‌ను వీడాడు. దీంతో అక్కడ బిఆర్ఎస్‌కు పెద్దస్థాయిలో దెబ్బపడింది.ప్రముఖ నేత పిజెఆర్ కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డి కూడా తనకు జూబ్లీహిల్స్ టిక్కెట్ రాలేదని బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిపోయారు. కొత్తగూడెం నుంచి మాజీ ముఖ్యమంత్రి కుమారుడు జలగం వెంక్రటారావు కూడా తనకు టిక్కెట్ లభించలేదని బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరారు. జలగం వెంకట్రావు కొత్తగూడెం నుంచి మొదటిసారిగా తెలంగాణ ఏర్పడిన తరువాత ఎంఎల్ఎ గెలిచారు. అందున ఖమ్మం ఉమ్మడి జిల్లాలో పది స్థానాల్లో 9 స్థానాలు బిఆర్ఎస్ ఓడిపోతే ఒక్క కొత్తగూడెం నుంచి జలగం వెంకట్రావు మాత్రమే గెలిచారు. ఆయన అప్పటి నుంచి బిఆర్ఎస్‌ను నమ్ముకున్న ప్రస్తుత ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి టిక్కెట్ లభించకపోవటంతో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇక మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా తాను ఆశించిన చోట్ల టిక్కెటు రాలేదని బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి జంప్ అయ్యారు. దీంతో చాలా చోట్ల ఈ జంపింగ్ జంపాంగ్‌లతో ఆయా పార్టీలకు తీవ్ర నష్టం జరిగేటట్టు కనిపిస్తోంది. అయితే వీరు పార్టీలు మారటం వల్ల పార్టీలోని కార్యకర్తలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### పార్టీలు మారిన వారితో తీవ్ర నష్టం

చిన్నచితక కొందరులు నేతలు పార్టీలు మారితే ఆయా పార్టీలకు ప్రభావం ఏ మాత్రం ఉండకపోవచ్చు కానీ బడా నేతలు సైతం పార్టీలు మారుతుండటంతో ఆయా పార్టీల గెలుపుపై తీవ్ర ప్రభావం పడటట్టు కనిపిస్తుంది. దీంతో ఆయా పార్టీ అధిష్టానానికి ఇది పెద్ద తలనొప్పిగా మారింది. ఎందుకంటే ఐదేళ్లకొకసారి జరిగే ఎన్నికల్లో గెలువాలంటే ఆయా స్థానాల్లో ఓటుబ్యాంకు పడిపోయిన అవకాశం ఉంది. వారు పార్టీ మారకుండా ఉండేందుకు బుజ్జగింపులు సైతం చేపట్టినా ఫలితం లేకపోతుంది. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వల్ల బిఆర్ఎస్‌కు ఓటు బ్యాంకు దెబ్బపడే అవకాశం ఉంది. అందున ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌కు, వాపపక్షాలకు ఓటు బ్యాంకు ఎక్కువ దీంతో ఇప్పుడు మొన్నటి వరకు బిఆర్ఎస్‌లో ఉన్న పొంగులేటి, తుమ్మల నాగేశ్వరరావు రూపంలో ఓటు బ్యాంకు దెబ్బపడే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా నల్లగొండ జిల్లాలో బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన రాజగోపాల్‌రెడ్డి వల్ల కూడా బిజెపికి ఓటు బ్యాంకు తీవ్రస్థాయిలో దెబ్బపడే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ ఎంపి వివేక్ కూడా బిజెపి వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో అక్కడ బిజెపికి భారీగా బిజెపికి ఓటు బ్యాంకుపడిపోయింది. హైదరాబాద్‌లో ఈ విధంగా చాలా చోట్ల ఉండగా జూబ్లీహిల్స్‌లో కూడా పిజెఆర్ కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మల్కాజిగిరి ఎంఎల్ఎ మైనంపల్లి హన్మంతరావు వల్ల కూడా బిఆర్ఎస్‌కు భారీస్థాయిలో ఓటుబ్యాంకు పడిపోయే అవకాశం ఉంది. అంతేకాకుండా కొందరు ముఖ్యనేతలు పార్టీలు మారన స్థానాల్లో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్‌లకు అక్కడ గెలవడం కూడా కష్టంగా మారింది. మరీ వీరు పార్టీలు మారటం వల్ల ఆ పార్టీలకు ఎంత మేర నష్టం వాటిల్లుతుందో చూడాలంటే డిసెంబర్ 3వ తేదీన వరకు వేచిచూడాల్సిందే.

## ప్రతిపక్షాల మాటలను విని మోసపోవద్దు : శంకర్‌నాయక్



మహబూబాబాద్,నవంబర్2 : కొత్త బిచ్చగాడు పొద్దు ఎరగ దన్నట్టు కొత్త కొత్త నాయకులు మీ ముందుకు వస్తారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని గుర్తు చేసారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం గూడూరు మండలం దామరవంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలతో పాటు ఎదామరవంచ ఎంపీటీసీ నునవత్ స్వాతి రవి నాయక్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గాదె వెంకట్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నునావత్ ఈర్యా, గ్రామ మహిళ అధ్యక్షురాలు భూక్య పద్మ, గ్రామ వార్డు సభ్యులు, తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ గెలుపు కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యుడిగా భావించి, భవిష్యత్తులో సముచిత స్థానం గౌరవం ఇస్తానని తెలిపారు. దామరవంచ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, కొత్త పాత తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పని చెయ్యాలని సూచించారు, రానున్న 28 రోజుల్లో పార్టీ కోసం కష్టపడండి, వొచ్చే 5 సంవత్సరాలు పార్టీ మీకోసం కష్టపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అరే వీరన్న, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జిల్లా జడ్పీ కోఆప్షన్ ఎండీ ఖాసీం, మండల అధ్యక్ష కార్యదర్శులు, వెంకట్ కృష్ణారెడ్డి, నూకల సురేందర్, ముక్క లక్ష్మణ్ రావు, సంపత్ రావు, కోడి రవి, ఉప సర్పంచ్ సత్తి రెడ్డి, గాదె నరసింహ రెడ్డి, రాఘవ రెడ్డి పాల్గొన్నారు. మహబూబ్‌నగర్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ చేరికలురాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రతిపక్షాలు ఖాళీ అవుతున్నాయని మంత్రి శ్రీనివాస్ గౌడ తెలిపారు. కాంగ్రెస్, బిజెపి వల్ల దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ టౌన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విజయ్ ప్రసాద్ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి మాట్లాడుతూ..ఉన్నత 70 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న కాంగ్రెస్, బిజెపి వల్ల ప్రజలు కనీస వసతులకు కూడా నోచుకోలేదని అన్నారు. రెండు ప్రధాన పార్టీలు కలిసి ప్రాంతీయ పార్టీలు ఎదగకుండా చేస్తున్నట్లు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తన కేడర్ కు అన్యాయం చేయడం వల్లే ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ వల్లే రాష్ట్రానికి మేలు జరుగుతుందని, అందుకే ప్రజలంతా కారు గుర్తుకు ఓటేసి ఘన విజయం సాధించేందుకు కృషి చేయాలని కోరారు.

## బిజెపి మూడో జాబితా వచ్చేసింది

హైదరాబాద్,నవంబర్2 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల మూడో జాబితాను బీజేపీ విడుదల చేసింది. మొత్తం 35 మందితో కూడిన జాబితాను ప్రకటించింది. ఇప్పటికే రెండు జాబితాలను కమలం పార్టీ వెల్లడించింది. థర్డ్ లిస్టులో కూడా బండారు దత్తాత్రేయ కుమార్తెకు మొండి చెయ్యి ఎదురైంది. అలాగే కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, నాంపల్లి, కంటోన్మెంట్, మల్కాజ్‌గిరి స్థానాలను బీజేపీ నాయకత్వం పెండింగ్‌లో పెట్టింది. జనసేనకు కూడా కొన్ని సీట్లు కేటాయించే అవకాశం ఉంది. దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు.

అభ్యర్థులు వీరే..
ఆసిఫాబాద్-అజ్మీరా ఆత్మారామ్ నాయక్
బాన్సువాడ-యెండల లక్ష్మీనారాయ
మంథని-చందుపట్ల అనిల్‌రెడ్డి
బోధన్-వద్ది మోహన్‌రెడ్డి
అంబర్‌పేట - కృష్ణాయాదవ్
సికింద్రాబాద్ - మేకల సారంగపాణి
జూబ్లీహిల్స్ - లంకల దీపక్‌రెడ్డి
ముషీరాబాద్ - పూస రాజు
పరిగి- మారుతీ కిరణ్
రాజేంద్రనగర్- తోకల శ్రీనివాసరెడ్డి
ఉప్పల్ - ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్
ఎల్బీనగర్ - సామారంగారెడ్డి
సనత్‌నగర్ - మర్రి శశిధర్ రెడ్డి

## బిసిలను అవమానించిన రాహుల్

- ఓటుతోనే రాహుల్, కెసిఆర్‌లకు బుద్ధి చెప్పాలి : బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్



న్యూఢిల్లీ,నవంబర్2 : కేంద్రమంత్రి అమిత్ షా బీసీ సీఎం ప్రకటనపై రాహుల్ గాంధీ అవహేళనతో, చులకన భావంతో మాట్లాడారని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ బీసీలను అవమానపరిచారన్నారు. అవకాశం వచ్చినప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ బీసీలకు అవకాశం ఇవ్వలేదన్నారు. బీసీలు బీజేపీకి దగ్గరవుతారన్న అక్కసుతో రాహుల్ గాంధీ ఈ ప్రకటన చేశారని విమర్శించారు. బీసీలు తమకున్న ఓటు ఆయుధంతో రాహుల్ గాంధీ, కేసీఆర్‌లు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ప్రకటించే తాయిలాల కోసం తాము ఆరాటపడడం లేదని బీసీలు నిరూపించుకోవాలన్నారు. బీసీలు తమ ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు.తెలంగాణలో జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ గల్లంతైన విషయాన్ని రాహుల్ గాంధీ గుర్తుంచుకోవాలన్నారు. బీసీల రిజర్వేషన్లను వ్యతిరేకించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. బీసీ వ్యక్తి ప్రధాని అయితే రాహుల్ గాంధీ జీర్ణించుకోలేక పోతున్నారని వ్యాఖ్యలు చేశారు. ఓట్లకోసం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలను రాహుల్ గాంధీ విరమించుకోవాలని హితవుపలికారు. 1358 ఓబీసీ శాసన సభ్యులు బీజేపీ తరపున గెలిచారని... 160 మందికి శాసనమండలి సభ్యులుగా అవకాశం ఇచ్చామని పేర్కొన్నారు. తెలంగాణలో ఈనెల 7న సాయంత్రం బీసీల ఆత్మగౌరవ సభ పేరుతో హైదరాబాద్ సభ నిర్వహించనున్నామని.. ఈ సభకు ప్రధాని మోదీ హాజరవుతారని ఎంపీ తెలిపారు. జనసేనతో పొత్తు బీజేపీకి లాభిస్తుందని అన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో జనసేన పోటీ నుంచి వైదొలగడం కారణంగా బీజేపీ అన్ని సీట్లు సాధించగలిగిందని తెలిపారు. జనసేనతో పొత్తు నేపథ్యంలో టికెట్ ఆశించిన బీజేపీ అభ్యర్థులు నిరాశ పడవద్దని సూచించారు. కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తుంది. పదవులు, అవకాశాలు చాలా వస్తాయన్నారు. తెలుగుదేశం పార్టీతో బీజేపీకి పొత్తు లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఎన్నికల్లో తెలుగుదేశం ఎవరికి మద్దతు ఇస్తుందో ప్రకటించలేదన్నారు. జనసేన ఎన్డీఏ భాగస్వామిగా ఉందని.. పొత్తు ధర్మాన్ని పాటించి సీట్ల సర్దుబాటు చేసుకుంటామన్నారు. నిన్న, మొన్నటి వరకు పార్టీ మారబోనంటూ వివేక్ వెంకటస్వామి స్వయంగా ప్రకటించారని.. ఇప్పుడు ఆయన మనసు మార్చుకుంటే మీరు ఆయన్ని అడగాలని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

## కొత్తగూడెంలో బిఆర్ఎస్‌కు షాక్

### మండల ప్రధాన కార్యదర్శి ఉప్పతల ఏడుకొండలు ఆపార్టీకి రాజీనామా

కొత్తగూడెం,నవంబర్2 : బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పతల ఏడుకొండలు ఆపార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామాను ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావుతో పాటు జిల్లా అధ్యక్షుడికి పంపినట్లు తెలిపారు. అనంతరం వారు ఖమ్మంలో తుమ్మల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. చంద్రుగొండ తన నివాసంలో పార్టీని వీడనున్న సీనియర్ నాయకులు గాదె శివప్రసాద్, చాపల మడుగు లక్ష్మన్‌రావుతో పాటు కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడుకొండలు మాట్లాడుతూ 2014 నుంచి బీఆర్ఎస్ పార్టీలో పనిచేస్తున్నాని, పార్టీ అభివృద్ధికి నేను చేస్తున్న కృషిని చూసి అప్పటి నాయకత్వం మండల పార్టీ ఉపాధ్యక్ష పదవి అప్పగించిందని, అనంతరం ప్రధాన కార్యదర్శిగా నియమించిందన్నారు. అప్పటి నుంచి తన సొంత ఖర్చులతో పార్టీ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఇంత చేస్తున్నా మండల నాయకత్వం తనకు గుర్తింపు ఇవ్వకపోగా అవమానాలకు గురిచేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. బీసి, దళిత బంధు పథకాల అబ్ధిదారుల ఎంపికలో తనకు ఎటువంటి ప్రాధాన్యతా ఇవ్వలేదని తెలిపారు. తనకు జరుగుతున్న అవమానాలను ఎమ్మెల్యే మెచ్చాకు వివరించినా స్పందించలేదన్నారు. బలహీన వర్గానికి చెందిన వాడినని చులకనగా చూశారని. అందుకే తన తో పాటు మండలంలో 200 మంది కార్యకర్తలు అధికార పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. పార్టీ వీడినవారిలో నాయకలు గుంజా ఆంజనీయులు, చల్లా నరసింహరావు, ఖాశీ, డి. మల్లేష్, లచ్చు, రామారావు, ఉప్పతల భద్రమ్మ, రమణ తదితరులు ఉన్నారు

## ఎన్నికల్లో ఆలోచించి ఓటేయండి




ఓటు కిస్మత్‌ను బదలాయిస్తుంది కాబట్టి.. రాష్ట్ర పరిస్థితులను బదలాయిస్తుంది కాబట్టి తమాషా కోసం వేయొద్దు. మా చిన్నయ్య చెప్పిండు.. మా బామ్మర్ది చెప్పిండు.. మా కులపోడు చెప్పిండు.. మా వాడకొట్టోడు చెప్పిండని ఓటు వేయొద్దు' అంటూ సూచించారు. ఎవరికి వారు ఎక్కడికక్కడ చర్చ చేసి నిర్ణయానికి రావాలి. ఆ చర్చ జరి ఓటువేసే కాలం వచ్చిన నాడు గ్యారంటీగా నాయకులు కాదు ప్రజలు గెలుస్తారు. ఆ ప్రజల గెలుపే నిజమైన ప్రజాస్వామ్యం. ఆ పరిణితి ఈ దేశంలో రావాలని ఆ భగవంతున్ని కోరుతున్నా. కాంగ్రెస్ పార్టీ వస్తుంది. ఆ పార్టీ రాష్ట్రాన్ని దేశాన్ని ఏకబిగిన 50 సంవత్సరాలు పరిపాలించారు. వాళ్లు చేసిననాడు మనం చూడలేదు. ఇవాళ కాంగ్రెస్ మాట్లాడుతున్నది ఒక్క ఛాన్స్ అంటున్నది. మీకు 11 సార్లు ఛాన్సలు ఇచ్చారు. ఒక్కసారి ఛాన్స్ ఇస్తే పంటికంటకుండా మింగుతరా? ఏం కారణం? అని ఆలోచన చేయాలి. వైఖరేంటో గమనించాలి. ఏం మాట్లాడుతున్నారు.. గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారో ఆలోన చేయాలి. అప్పుడే నిజానిజాలు తేలుతయ్. బ్రహ్మాండమైన ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది' అన్నారు. ప్రశాంత్‌రెడ్డి కన్నా ముందు చాలామంది ఎమ్మెల్యేలు అయ్యారు. అప్పుడేం జరిగింది.. ప్రశాంత్‌రెడ్డి కాలంలో ఏం జరిగిందో మీ కండ్ల ముందే ఉందని మనవి చేస్తున్నా. 18 సబ్‌స్టేషన్లు కట్టిండు. 45 ట్రాన్స్‌ఫార్మర్లు తెచ్చిండు. మళ్లీ మూడు కావాలని మొదలుపెట్టిండు దుకాణం. గత చరిత్రలో నేను కూడా ఎమ్మెల్యేగా సిద్దిపేటలో ఉండేది. ఒక్క సబ్‌స్టేషన్ కావాలంటే మూడేళ్లు తిరిగేది. కాంగ్రెస్ రాజ్యంలో ట్రాన్‌ఫార్మర్లు, కరెంటు మోటార్లు కాలుతుండే. సగం రాత్రి కరెంటు.. సగం పొద్దాక కరెంటు.. పాముకాట్లు, కరెంటు షాక్‌లు ఉంటుండే. ట్రాన్స్‌ఫార్మర్ కాలితే బోరుకు రూ.2వేలు జమ చేసుడే ఉండే. మళ్లీ ఆ రాజ్యమే రావాల్నా. మళ్లీ తెల్లందాక.. పొద్దాక కరెంటు కావాలా? అదే ఆలోచన చేయాలని కోరుతున్నా. అన్నం ఉడికిందా లేదా? అంటే కుండంత పిసకాల్సిన అవసరం లేదు. టీవీలు చూస్తున్నరు.. పేపర్లు చదువుతరు చర్చ చేస్తరు. సెల్‌ఫోన్ల యుగం ఇది. ఎక్కడ ఏం జరిగిన న్యూస్ వస్తుంది. ఇండియాలో మనది చిన్న రాష్ట్రం. పదేళ్ల వయసుమాత్రమే ఉన్న రాష్ట్రం. పెద్ద పెద్ద రాష్ట్రాలున్నాయ్. భారతదేశం మొత్తంలో ఒక్కరాష్ట్రం కూడా 24గంటల కరెంటు ఇవ్వదు. ఒక తెలంగాణనే ఇస్తుంది' అని తెలిపారు. ఇదే సందర్భంగా కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నిప్పులు చెరిగారు. తెలంగాణ అభివృద్ధి గురించి అడ్డగోలుగా మాట్లాడారని ధ్వజమెత్తారు. మనషులు మాట్లాడితే కొంచెం ఇజ్జత్ ఉండాలే అని శివకుమార్‌పై కేసీఆర్ మండిపడ్డారు. మనషులు మాట్లాడితే కొంచెం ఇజ్జత్ కూడా ఉండాలే.. ఓ పెద్ద లీడర్ అని కర్ణాటక నుంచి ఎగేసుకుని వచ్చిండు. అక్కడ ఉప ముఖ్యమంత్రి అంట. నాకు డైలాగ్ కొడుతుండు. ఏం డైలాగ్ అంటే.. కర్ణాటక అభివృద్ధి బ్రహ్మాండంగా జరుగుతుంది.. బస్సు పెడుతా రా.. ఐదు గంటలు కరెంట్ ఇస్తున్నామని చెప్తుండు. మేం 24 గంటలు ఇస్తున్నాం రా బాబు.. నీకు ఎవడన్నా చెప్పిండో లేదో.. నువ్వొచ్చి మాకు నీతులు చెప్తే మేం ఏం చేయాలి అని కేసీఆర్ ఘాటుగా బదులిచ్చారు. ఇక ఈ బీజేపోళ్లు ఊపుకుంటూ వస్తరు.

prajamantalau daily pages (03-11)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 11/3/2023 7:21 AM Page 3



# కాళేశ్వరం కరెప్షన్‌రావు కెసిఆర్

(మొదటిపేజీ తరువాయి)

పగిలింది.. మేడిగడ్డ కుంగిందంటూ విరుచుకుపడ్డారు. లక్ష కోట్ల ప్రజాధనం గోదావరిలో పోసిన పన్నీరయిందన్నారు. బీఆర్‌ఎస్ అవినీతిని బీజేపీ కాపాడుతోందని ఆరోపించారు. బీఆర్ ఎస్, బీజేపీ అవినీతికి ప్రాజెక్టు బలైందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ బలి తీసుకుంటే.. కేసీఆర్‌ను కాళేశ్వరం ప్రాజెక్టు బలి తీసుకుంటుందన్నారు. మహేశ్వరంలో సబితా ఇంద్రారెడ్డి ఓడిపోతారని బీఆర్‌ఎస్‌కు స్పష్టత వచ్చిందని తెలిపారు. అందుకే కేసీఆర్ కేంద్రం సహకారంతో కాంగ్రెస్ నాయకులపై ఐటీ దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో రాష్ట్రంలో కేసీఆర్‌ను ఓడించి తీరుతామని స్పష్టం చేశారు. మోదీ కంకణం కట్టుకుని కేసీఆర్‌ను గెలిపించాలనుకున్నా అది జరగదన్నారు. తమరెన్ని కుట్రలు చేసినా తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని.... కేసీఆర్‌ను పడగొడుతుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఒకే లక్ష్యంతో ముందుకు సాగితే లక్ష్యం మీ ముంగిట్లో

(మొదటిపేజీ తరువాయి)

ఎదగాలని కలలు కనాలని, అలాంటివారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఎల్లారెడ్డి మండలంలో ముగ్గురు దళితబంధు లబ్దిదారులు రైస్ మిల్ పెట్టుకున్నారని తెలిపారు. అదేవిధంగా వాటర్‌వర్క్స్‌లో దళితబంధు కింద 150 వాహనాలు ఇచ్చామని వెల్లడిచారు. ప్రభుత్వ సంస్థలతో కలసి పనిచేసేవాళ్లకు ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. వచ్చే నెల 3న మరోసారి విజయం సాధించి సక్సెస్ మీట్ జరుపుకుందాని చెప్పారు. గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సీఎం కేసీఆర్ విజన్ వల్లే ఎస్టీ ఆంత్రప్రెన్యూర్స్ తయారవుతున్నారని చెప్పారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మంత్రి కేసీఆర్ అన్నివిధాలు సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో అనే పార్టీలు, ప్రభుత్వాలను చూశామని గిరజనులను మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. అయితే స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో గిరుజనులు అభివృద్ధి చెందారని తెలిపారు.

# కాళేశ్వరంతో ప్రజాధనం లూటీ

కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌లో లోపాలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం వృథా చేసిన సొమ్ము తెలంగాణ ప్రజలపై అప్పుగా మారింది. కాళేశ్వరం డబ్బులు ఎక్కడ పోయాయి. రైతుల కోసం నీళ్లు ఇవ్వడానికి అని చెప్తూ అన్నివర్గాల ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో మేం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తాం. ఇచ్చిన మాటని నిలబెట్టుకునే ట్రాక్ రికార్డ్ కాంగ్రెస్ పార్టీకి ఉందని అశోక్ చౌహాన్ పేర్కొన్నారు.


# కాంగ్రెస్‌తో బెడిసిన సీపీఎం పొత్తు వ్యవహారం

**ఒంటరిగానే 17 స్థానాల్లో పోటీకి సిద్ధం**

**ఒంటరిగా పోటీచేయాలని నిర్ణయించినట్లు తమ్మినేని వెల్లడి**

**టిక్కెట్లు విషయంలో నమ్మించి మోసం చేశారు**

**సీపీఐ నేత నారాయణ అసహనం**




హైదరాబాద్,నవంబర్2 : కాంగ్రెస్‌తో పొత్తుకు బ్రేకప్ చెప్పేసింది సీపీఎం పార్టీ. యూ టర్న్ తీసుకున్న ఆ పార్టీతో ముందుకు సాగడంలేదని సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల కోసం పొత్తు కుదరకపోవడానికి కాంగ్రెస్సే కారణమన్నారు. తమకు తొలుత భద్రాచలం, పాలేరు, వైరా సీట్లు ఇస్తామని చెప్పారని, ఆ తర్వాత మొదటి రెండు స్థానాలను పక్కన పెట్టి, వైరా, మిర్యాలగూడ ఇస్తామని చెప్పారని, అయినా తాము వెనక్కి తగ్గామన్నారు. తమకు రెండు సీట్లు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని, కానీ వాటిని కూడా ఇప్పుడు ఇవ్వడం లేదన్నారు.కాంగ్రెస్‌తో పొత్తు పొసగదని తెలిశాక తాము ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించినట్లు తమ్మినేని వీరభద్రం చెప్పారు. ఇంత అవమానకరంగా పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. చప్పట్లు కొట్టాలంటే రెండు చేతులు కలవాలని, కాంగ్రెస్ వద్దనుకున్నప్పుడు తాము పొత్తుతో వెళ్లలేమన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన గడువు కంటే ఎక్కువగా వేచి చూశామని, కానీ వారి నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. మల్లు భట్టి తనకు ఫోన్ చేసి సాయంత్రం వరకు వేచి చూడాలని చెప్పారని, కానీ ఆ పార్టీ నుంచి స్పందన లేకపోగా.. సీట్లు ఇవ్వం.. ఎమ్మెల్సీలుగా చేస్తాం.. మంత్రులుగా చేస్తామని మాకు చెబుతున్నారని మండిపడ్డారు తమ్మినేని. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకూ 17 సీట్లలో పోటీ చేస్తామని ప్రకటించారు తమ్మినేని వీరభద్రం. నకిరేకల్, మిర్యాలగూడ, నల్గొండ, భువనగిరి, హుజూర్ నగర్, కోదాడ, జనగామ, భద్రాచలం, అశ్వారావుపేట, పాలేరు, వైరా, సత్తుపల్లి, ఖమ్మం, మధిర, ఇబ్రహీంపట్నం, పటాన్‌చెరు, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో పోటీ చేయనున్నట్లు చెప్పారు. అవసరమైతే మరో మూడు నాలుగు సీట్లు కలుస్తాయని, ఇరవై సీట్లలో పోటీ చేసే అవకాశముందన్నారు. అయితే ఇప్పుడు తాము ప్రకటించిన జాబితాలో సీపీఐ పోటీ చేస్తే కనుక తాము ఉపసంహరించుకుంటామన్నారు.తెలంగాణలో బీజేపీని ఒక్క సీటు కూడా గెలవనీయబోమని తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇది లెఫ్టిస్టుల విధానమని చెప్పారు. బీజేపీ గెలిచే చోట్ల..రెండో స్థానంలో ఉండే కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థులు ఎవరు ఉన్నా..వారికి సపోర్ట్ చేస్తామన్నారాయన. లెఫ్ట్ పార్టీలను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు తమ్మినేని వీరభద్రం. అసెంబ్లీలో ప్రజల తరఫున వాయిస్ వినిపించాలంటే వామపక్షపార్టీలు సభలో ఉండాలన్నారాయన. మరోవైపు అటు సీపీఐ కాంగ్రెస్‌పార్టీతో పొత్తుకు వెళ్తుందా..? వెళ్తే%ొా%సీపీఎం చేసే నాలుగైదు స్థానాల్లో కొంత మార్పు ఉండవచ్చని చెబుతున్నారు తమ్మినేని. ఈ విషయంపై సీపీఐతో ఇంతకుముందే మాట్లాడినట్లు చెప్పుకొచ్చారాయన.

# బీజేపీ మూడో జాబితా విడుదల

హైదరాబాద్,నవంబర్2 : తెలంగాణ భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల మూడో జాబితా విడుదలైంది. 35మందితో థర్డ్ లిస్ట్ రిలీజ్ చేసింది బీజేపీ అధిష్టానం. తెలంగాణలోని మొత్తం119 అసెంబ్లీ స్థానాలకు గానూ ఇప్పటివరకు 88 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది బీజేపీ. 31స్థానాల్లో అభ్యర్థులను పెండింగ్ పెట్టింది. థర్డ్ లిస్ట్‌లోనూ 14 మంది బీసీలకి టికెట్లు కేటాయించారు. రెడ్డిలకు 11, ఎస్సీలకు 5, ఎస్టీలకు 3, బ్రాహ్మణ, వెలమలకు ఒక్కోటి చొప్పున టికెట్ ఇచ్చారు. మూడు లిస్టలలో కలిపి ముగ్గురు ఎంపీలను అసెంబ్లీ బరిలో దింపారు. జనసేన అడుగుతున్న సీట్లలో అభ్యర్థులను ప్రకటించలేదు బీజేపీ. పవన్ విదేశీయాత్ర నుంచి వచ్చాకే మిగతా సీట్లపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. థర్డ్ లిస్ట్‌లో అంబర్‌పేట్‌లో కిషన్ రెడ్డి స్థానంలో కృష్ణయాదవ్‌కు టికెటిచ్చారు.ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన బాబూమోహన్‌కి ఆందోల్ నుంచి టికెట్ కేటాయించారు. గోషామహల్ కానీ, జూబ్లిహిల్స్ కానీ టికెట్ ఆశించిన మాజీ మంత్రి ముఖేష్ గౌడ్ కుమారుడు విక్రమ్‌గౌడ్‌కు టికెట్ దక్కలేదు. అయితే నాంపల్లి కేటాయిస్తామని అధిష్టానం చెప్పినట్లు సమాచారం. అయితే అందుకు విక్రమ్ నిరాకరించడంతో మొత్తానికే సీటు కేటాయించలేదు. అలాగే హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తెకు కూడా మొండిచెయ్యి చూపారు బీజేపీ అధిష్టానం. ముషిరాబాద్ టికెట్‌ను పూస రాజుకు కేటాయించింది బీజేపీ. ఇక కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి స్థానాలను పెండింగ్ లో పెట్టింది బీజేపీ నాయకత్వం. నాంపల్లి, కంటోన్మెంట్, మల్కాజ్‌గిరి సీట్లు కూడా పెండింగ్ ఉన్నాయి. మూడో జాబితాలో ఇద్దరు కార్పొరేటర్లకు చోటు కల్పించింది అధిష్టానం. రాజేందర్ నగర్, నగర్ స్థానాలను కేటాయించింది. సనత్ నగర్ నుంచి మర్రి శశిధర్ రెడ్డి, సికింద్రాబాద్ స్థానం నుంచి సీట్ ఆశించిన మాజీ మేయర్ బండ కార్తికరెడ్డికి నిరాశే ఎదురైంది. అయితే పవన్ కళ్యాణ్ విదేశీ పర్యటన తర్వాతనే మిగతా సీట్ల విషయంలో క్లారిటీ వచ్చే అవకాశముందని తెలుస్తోంది. బీజేపీ అభ్యర్థుల థర్డ్ లిస్ట్ ఇలా వచ్చిందో.. లేదో..! అసంతృప్తి నేతలు బయటకొస్తున్నారు. మూడో జాబితాపై పలువురు బీజేపీ నేతలు పెదవి విరుస్తున్నారు. మాజీ మేయర్ బండా కార్తీకరెడ్డి, విక్రమ్ గౌడ్ తీవ్ర నిరాశలో ఉన్నట్లు తెలుస్తోంది. అటు మహిళా మోర్చాలో ఒక్కరికి కూడా టికెట్ దక్కని పరిస్థితి. సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలో టికెట్ ఆశించిన పలువురు మహిళా నేతలకు నిరాశే ఎదురైంది. జూబ్లీహిల్స్ నుంచి డాక్టర్ వీరేపనేని పద్మ, సనత్‌నగర్ నుంచి ఆకుల విజయ, ముషీరాబాద్ నుంచి బండారు విజయలక్ష్మీ, అంబర్‌పేట నుంచి మహిళ మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తి టికెట్ ఆశించి భంగపడ్డారు. మొత్తానికి చూస్తే మహిళా మోర్చాలో ఒక్కరికి కూడా టికెట్ ఇవ్వలేదని నేతలు ఆవేదన చెందుతున్నారు.

# ఎన్నిక విజయమే మళ్ళీ రిపీట్ అవుతుంది

**బీజేపీ పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి జమున**

కరీంనగర్,నవంబర్2 : కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వంతడుపుల గ్రామంలో బీజేపీ పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల జమున మాట్లాడుతూ.. ఈటల రాజేందర్ కు తప్ప వేరే పార్టీకి ఓటు వేసే ప్రసక్తి లేదని ప్రజలు అంటున్నారన్నారు. కష్ట సుఖాల్లో ఆదుకున్న ఈటలకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా చూడాలనుకోవడం సంతోషంగా ఉందని ఆమె వ్యాఖ్యానించారు.

# ఎవరు గెలిస్తే లాభమో ప్రజలు ఆలోచించాలి

- పదేళ్లుగా బిఆర్ఎస్ రాష్ట్ర అభివృద్ది కోసం కృషి
- దళితులను ఓటుబ్యాంక్ చేసుకున్న కాంగ్రెస్
- దళితుల కోసమే దళితబంధు అమలు చేస్తున్నాం
- కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ దళారుల రాజ్యం తప్పదు
- ఎవరు మంచో..ఎవరు చెడో ఆలోచించి ఓటేయాలి
- నిర్మల్ సభలో సిఎం కెసిఆర్ పిలుపు



నిర్మల్,నవంబర్2 : బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ పార్టీ కత్తులతో దాడి చేయిస్తోందని సీఎం కేసీఆర్ ఆరోపించారు. ఎన్నికల్లో గెలవడానికి ఇలాంటి దుర్మార్గాలు చేస్తున్న పార్టీ అని ఆరోపించారు. పార్టీల చరిత్రను చూసి ప్రజలు ఓటేయాలో లేదో చూడాలన్నారు. ఎన్నికలు రాగానే ఆగమాగం కావద్దు. కాంగ్రెస్ పార్టీ 50-60 ఏళ్లు పాలించి తెలంగాణకు ఏం చేసిందో మీకు తెలుసని కెసిఆర్ అన్నారు. గురువారం నాడు నిర్మల్‌లో ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని మాట్లాడుతూ...'తెలంగాణ కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్ ఏమి చేసిందో కూడా ప్రజలు ఆలోచించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకుంటే నిర్మల్ జిల్లా వచ్చేది కాదన్నారు. మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డి పైన దాడి చేశారు. దేశంలో దళితుల పరిస్థితి దారుణంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ దళితులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటుంది. అందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు తెచ్చింది. గిరిజనుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోంది. తెలంగాణ రాక ముందు కరువులతో, వలసలతో సాగు,తాగునీటి గోసలతో చెట్టుకు గుట్టకు ఒకరయ్యాం అని కేసీఆర్ గుర్తు చేశారు. గ్రామాలు పచ్చబడాలంటే ఏం చేయాలని ఆలోచించి, వ్యవసాయాన్ని స్థిరీకరించా లని నిర్ణయించాం. రైతుబంధు అనేది ఎలక్షన్ల కోసం పెట్టింది కాదు. నన్నెవరూ అడగలేదు. దరఖాస్తు పెట్టలేదు. ఎవరూ ధర్నా చేయలేదు. మా అంతట మేం ఆలోచించి ఆ స్కీం తెచ్చాం. నీటితీరువా రద్దు చేశాం. నీళ్లు, కరెంట్ ఉచితంగా ఇస్తున్నాం. రైతబంధు పెట్టుబడి కింద ఇస్తున్నాం. రైతులు పండించిన పంటను కొంటున్నాం నష్టం వచ్చినా కూడా. ఈ కార్యక్రమాల ద్వారా రైతుల ముఖాలు కళకళలాడుతున్నాయి. రైతుల రుణమాఫీ కూడా చేశాం. కొంతమందికి కావాల్సి ఉంది. కాంగ్రెసోళ్లు పిటిషన్ వేశారు. ఎన్నికలు ముగిసిన మర్నాడే ఇచ్చేస్తాం. ఎన్నికల కమిషన్ పర్మిషన్ ఇచ్చేస్తే వారం పది రోజుల్లో వచ్చేస్తది అని కేసీఆర్ పేర్కొన్నారు. టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలంటున్నారు. ధరణి పోర్టల్‌లో రైతుల భూములు భద్రంగా ఉన్నాయి. పోర్టల్ ఉంది కాబట్టే రైతుబంధు వస్తోంది. ధాన్యం డబ్బులు, బీమా డబ్బులు రైతులకు పడుతున్నాయి. ధరణి తీసేస్తే పైరవీ కారుల రాజ్యం వస్తుందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే.. మళ్లా పైరవీకారులు పుట్టుకొస్తరు.. కైలాసం ఆటలో పెద్దపాము మింగినట్టు అవుతుందని సీఎం కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీది దుర్మార్గమైన సంస్కృతి అని ముఖ్యమంత్రి కేసీఆర్ నిప్పులు చెరిగారు. కత్తులతో దాడులు చేసి భయానక వాతావరణం సృష్టిస్తున్నారని కేసీఆర్ ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో పదేండ్ల నుంచి బీఆర్ఎస్ పరిపాలన ఉందని కేసీఆర్ తెలిపారు. ఈ పదేండ్లలో కర్ఫ్యూ లేదు.. మతకల్లోలం లేదు. గడిబిడి లేదు. చాలా శాంతియుతంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నాం. కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తులు పట్టి దాడులు చేస్తున్నారు. మొన్న దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై కత్తితో పొడిచారు. దేవుడి దయ వల్ల ప్రాణపాయం తప్పింది. ఇవాళ కొంతమంది నాయకులు పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారు.. ఆ నాయకుల గురించి దళిత సమాజం ఆలోచించాలని కేసీఆర్ సూచించారు. దళిత జాతి బాగా అణిచివేయ బడింది. అణగదొక్కబడింది. అంటరానితనం అనే వివక్షకు గురైంది. ఆనాడే నెహ్రూ ఈ స్కీంను ప్రారంభిస్తే ఈనాడు దళితుల పరిస్థితి ఇలా ఉండేదా..? ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. దళితులకు ఏం చేయలేదు. దేశంలోనే తొలిసారిగా.. దళితబంధు స్కీం పుట్టించిందే బీఆర్ఎస్ పార్టీ. దఫాదఫాలుగా దళిత సమాజాన్ని ఉద్ధరించాలని ముందుకు పోతున్నాం. పాత ఆదిలాబాద్ జిల్లాలో గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చాం. గిరిజనులపై ఉన్న పాత కేసులు ఎత్తేశాం. రైతుబంధు కూడా అందించాం. రైతుబీమా ఏర్పాటు చేశాం. త్రీ ఫేజ్ కంరెట్ ఇస్తున్నాం. అదే విధంగా రాష్ట్రాన్ని సామరస్యంగా, శాంతియుతంగా ముందకు తీసుకుపోతున్నాం అని కేసీఆర్ స్పష్టం చేశారు. నిర్మల్ నియోజకవర్గంలో మైనర్ ఇరిగేషన్ చెరువులు, చెక్ డ్యాంలు వచ్చాయి.

# కెసిఆర్ సొంత డిజైన్లతో కాళేశ్వరానికి ముప్పు

(మొదటిపేజీ తరువాయి)

ఆ ప్రాజెక్టు నిర్మాణం కోసమే పూర్తిగా ఖర్చు పెట్టి ఉంటే.. ఇలా పిల్లర్లు కుంగిపోయేవి కావని అన్నారాయన. ప్రాజెక్టుకు కేటాయించిన లక్ష కోట్లలో సగం డబ్బులను దోపిడీ చేశారని ఆరోపించారు. నాసిరకంగా నిర్మాణం చేయడం వల్లే మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోయాయని అన్నారు.భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ బ్యారేజ్‌ను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పరిశీలించారు. మేడిగడ్డ బ్యారేజ్‌లో కుంగిన పిల్లర్లను పరిశీలించారు. ఆయనతోపాటు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు ఉన్నారు. బ్యారేజ్‌పైకి మీదుకు వెళ్లి.. ఎక్కడెక్కడ కుంగింది.. ఎక్కడెక్కడ పగుళ్లు వచ్చాయి అన్నది పరిశీలించారు. ఆ సమయంలో.. కాంగ్రెస్ నేతలు వేలాదిగా బ్యారేజ్ దగ్గరకు చేరుకున్నారు. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లు తోసుకుని బ్యారేజ్‌పైకి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు-కాంగ్రెస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది. కాంగ్రెస్ శ్రేణులను పోలీసులు చెదరగొట్టారు. మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలించిన తర్వాత... హైదరాబాద్ వెళ్లారు రాహుల్ గాంధీ. మేడిగడ్డ బ్యారేజీ పరిశీలనకు ముందు.. అంబటిపల్లిలో మహిళా సదస్సులో పాల్గొన్నారు. ఆధునిక టెక్నాలజీ లేకపోయినా.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేసిన శ్రీశైలం, నాగార్జునసాగర్, జూరాల నెట్టెంపాడు, బీమా వంటి ప్రాజెక్టులు నేటికీ పటిష్టంగా ఉన్నాయన్న రాహుల్ గాంధీ.... కాళేశ్వరం నిర్మించి పట్టుమని పది రోజులు కాకముందే కుంగివడం బాధాకరమన్నారు. చిన్నపాటి వర్షాలకే మేడిగడ్డ బ్యారేజీ కుంగితే భారీ వరదలు వస్తే ఎలా తట్టుకుంటుందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఏటీఎంగా మారిందని చెప్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎందుకు చర్యలు తీసుకోలేదని రాహుల్ గాంధీ నిలదీశారు. ఒక చిన్న ఇల్లు నిర్మించాలన్నా ఇంజనీర్‌తో డిజైన్ చేసుకుంటామని... అలాంటిది లక్ష కోట్ల రూపాయలతో నిర్మాణం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టుకు సీఎం కేసీఆర్ ఎలా డిజైన్ చేస్తారని ప్రశ్నించారు. ఇంజనీర్లు చేయాల్సిన పనిని ఇంజనీర్లతో చేయించి ఉంటే... ఇలాంటి పరిస్థితి వచ్చి ఉండేది కాదని విమర్శించారు. సీఎం కేసీఆర్ డిజైన్ చేస్తే.... ప్రాజెక్టుకు ప్రమాదం పొంచి ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ముందే చెప్పిందని... ఇప్పుడు అదే జరిగిందని అన్నారు. ఎన్నికలు దొరల తెలంగాణ-ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతున్నాయన్నారు రాహుల్ గాంధీ. లక్ష కోట్ల తెలంగాణ సంపద దోపిడీకి గురైంది.. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్‌కు, ఆయన కుటుంబానికి ఏటీఎంగా మారిందని అన్నారు. రాష్ట్ర సంపదను దోచుకుని తెలంగాణలో ప్రతీ కుటుంబంపై అప్పుల భారం మోపారని విమర్శించారు. కేసీఆర్ దోచుకున్న సొమ్మును తిరిగి ప్రజలకు చేరేలా చేస్తామన్నారు రాహుల్ గాంధీ. అందుకే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతీ మహిళకు నెలకు రూ.2,500 ఒదించబోతున్నామన్నారు. మోడీ, కేసీఆర్ పాలనలో సిలిండర్ ధర రూ.12వందలకు చేరిందని... తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా కల్పిస్తామన్నారు.

# నేడు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్

(మొదటిపేజీ తరువాయి)

సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలను సిద్ధంచేసింది. ఆయా కార్యాలయాల్లో 3 నుంచి 10వ తేదీ వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ నెల 5వ ఆదివారం సెలవు కావడంతో నామినేషన్లు తీసుకోరు. ఒకే రోజు ఎక్కువ సంఖ్యలో నామినేషన్లు వస్తే వారికి స్లిప్‌లు ఇచ్చి అందరూ నామినేషన్లు వేసే అవకాశం కల్పించనున్నారు. ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు మంచి రోజులు ఉన్నాయని సమాచారం. ఈ మూడు రోజుల్లోనే ఎక్కువ సంఖ్యలో నామినేషన్లన్లు దాఖలవుతాయని అంచనా వేస్తున్నారు. నామినేషన్ రోజు నుంచి ఎన్నికల ఖర్చును పరిగణనలోకి తీసుకుంటారు. జనరల్, బీసీ అభ్యర్థులకు రూ.10 వేల డిపాజిట్‌గా నిర్ణయించారు. రాష్ట్రంలో ఎక్కడ ఓటు ఉన్నా అభ్యర్థిగా పోటీ చేయవచ్చు. అయితే ఆయనను బలపరిచే వారు మాత్రం స్థానిక నియోజకవర్గానికి చెందిన వారై ఉండాలని ఎన్నికల సంఘం వెల్లడించింది. ఒక అభ్యర్థి గరిష్ఠంగా నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ఈ సారి ఈ నామినేషన్లలో మార్పులు చేసింది. అఫిడవిట్ ను అసంపూర్తిగా నింపి ఇస్తే దానికి ఆర్వో నోటీసులు జారీ చేస్తారు. అభ్యర్థి దానిని సవరించాల్సిందిగా సూచిస్తారు. అప్పటికీ అభ్యర్థి స్పందించకుంటే నామినేషన్‌ను తిరస్కరించే అధికారం ఆర్వోకు ఉన్నది. నామినేషన్ దాఖలు చేయడానికి జనరల్, బీసీ అభ్యర్థులకు రూ.10 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు ధరావత్తు కింద చెల్లించాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం ఓట్లు తెచ్చుకుంటే డిపాజిట్ తిరిగి ఇస్తారు. అన్ని రాజకీయ పార్టీలు వరుసగా అభ్యర్థుల జాబితాలను విడుదల చేశాయి. కొన్ని సీట్లలో మాత్రమే అభ్యర్థులను ఖరారు చేయా ల్సి ఉంది. ఇదే సమయంలో నామినేషన్ల దాఖలుకు సమయం దగ్గర పడుతుండటంతో.. అభ్యర్థుల ఎంపికను ఫైనల్ చేసి.. బీఫాంలు ఇవ్వా లని నిర్ణయించాయి. సమయం ఎక్కువగా లేకపోవటంతోపాటు ప్రచారంపై దృష్టి పెట్టటానికి రెడీ అవుతున్నాయి పార్టీలు. టికెట్ రాని అభ్యర్థుల బుజ్జగింపులతోపాటు పొత్తుల్లోని పార్టీలతో చర్చలను.. వీలైనంత త్వరగా ముగించాలని నిర్ణయించాయి.. ఈ క్రమంలోనే నామినేషన్ల గడువు అయిన నవంబర్ 3వ తేదీని దృష్టిలో పెట్టుకుని.. అన్ని పార్టీలు పెండింగ్.. అభ్యర్థులను ప్రకటించే పనిలో కసరత్తులు చేస్తున్నాయి. ఈ క్రమంలో బిజెపి తన మూడో జాబితాను విడుదల చేసింది.

# మీ సేవలో అంకితమైన కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించండి

(మొదటిపేజీ తరువాయి)



రంగాల్లో దేశంలో అగ్రగామిగా ఉందన్నారు. కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గ నుండి గెలిచాక గతంలో జరగనీ అభివృద్ధి జరిగిందన్నారు. ధర్మపురి లక్ష్మీనరసింహుని దేవస్థాన అభివృద్ధికి వంద కోట్లు కేటాయించామని ఇంకా అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ధర ప్రేక్షకులు సందర్శించి గోదావరి పుష్కరాలకు తెలంగాణలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించామని అప్పటివరకు ఈ ప్రాంత నాయకులకు పుష్కరాల గురించి సోయి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక గోదావరి పుష్కరాలను ధర్మపురి క్షేత్రంలో ఘనంగా నిర్వహించుకున్న విషయాలు గుర్తు చేశారు. సౌమ్యుడైన కొప్పుల ఈశ్వరుని హరి మెజార్టీతో గెలిపిస్తే హుజురాబాద్ తరహాలో ఒక్క విడతలోనే నియోజకవర్గ దళితులందరికీ దళిత బంధు ప్రయోజనం చేకూర్చగలమని ప్రకటించారు. క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి అవకాశం ఇమ్మని వేడుకుంటున్నాడని 11 లేదా 12సార్లు అవకాశం ఇచ్చిన అనుభవాలు ప్రజలకు గుర్తున్నాయి అన్నారు రాహుల్ గాంధీకి వ్యవసాయం గురించి ఎద్దు వ్యవసాయం గురించి ఏమీ తెలియదని తమ పార్టీ గెలిస్తే ధరణి ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పడం రైతులపై ఆయనకున్న అవగాహన అవగాహన రాహిత్యానికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 17 నిమిషాల్లో తమ ప్రసంగాన్ని ముగించి రాజ శ్యామల యాగానికి తిరిగి హాజరు కావాలని చెప్పి వెళ్ళిపోయారు. అంతకుముందు మంత్రి కొప్పుల ఈశ్వర్ తమ స్వల్ప కాలిక ప్రసంగంలో గత దశాబ్ద కాలంలో ధర్మపురి క్షేత్ర నియోజకవర్గం అభివృద్ధిని వివరించి తిరిగి తమను కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ధర్మపురి దేవస్థానం పునరుద్ధరణ కమిటీ చైర్మన్ ఇందాక రామయ్య స్వామి వారి చిత్రపటాన్ని శేష వస్త్రాన్ని సీఎం కేసీఆర్ కు సమర్పించారు.జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, పెద్ద పెల్లి ఎంపీ వెంకటేశ్ నేత, రాజ్య సభ సభ్యులు దీకొండ దామోదర్ రావు, ఎమ్మెల్సీలు ఎలగందుల రమణ, భాను ప్రసాద్ రావు, మాజీ మంత్రి రాజేశం గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సం గి సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, ఎంపీపీ చిట్టిబాబు జెడ్పీటీసీ అరుణ, పలువురు ఎంపీపీ లు, జెడ్పీటీసీలు, ప్రజా ప్రతినిధులు వేదికా సీను లైనారు.

# త్వరలో కాంగ్రెస్‌లోకి మరిన్ని చేరికలు

**కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**

హైదరాబాద్,నవంబర్2 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోకి త్వరలో చేరికలు ఉంటాయని మాజీ ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఇటీవల బీజేపీకి గుడ్ బై చెప్పిన ఆయన.. కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం తెలిసిందే. మునుగోడు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆయన బరిలో దిగుతున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బాటలోనే తాజాగా మాజీ ఎంపీ వివేక్ వెంటకస్వామి కూడా బీజేపీని వీడి కాంగ్రెస్ తీర్థంపుచ్చుకోవడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మరో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న ప్రచారం జరు గుతోంది. దీనిపై మాట్లాడిన కోమటిరెడ్డి.. కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించడమే తమ లక్ష్యం అన్నారు. బీజేపీ-బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. తెలంగాణలోని 119 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో నవంబరు 30న పోలింగ్ జరగనుంది. డిసెంబరు 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# ఎన్నికల్లో పోటీ అనేది అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది

**మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి**

**మల్లికార్జున ఖర్గేతో మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి భేటీ**

హైదరాబాద్,నవంబర్2 : ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి భేటీ అయ్యారు. అనంతరం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. మల్లికార్జున ఖర్గే ఆశీస్సులు తీసుకున్నానని తెలిపారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ లోకి రావాల్సిందిగా కోరారని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ లో చేరడం ద్వారా, కేసీఆర్ రాక్షస పాలన నుంచి విముక్తి కల్పించేందుకు కృషి చేస్తానని, నాలుగేళ్లుగా కేసీఆర్ రాక్షస పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశానన్నారు. కేసీఆర్ ను ఓడించేందుకే పార్టీ మారానని, కేసీఆర్ ను ఓడించాలని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీజేపీ పరిస్థితి నాలుగేళ్ళ క్రితం ఎలా ఉందో, నేను బిజేపి లో చేరాక ఎలా ఉందో ప్రజలకు తెలుసని ఆయన వ్యాఖ్యానించారు. ఉద్యమ సమయంలో తెలంగాణ సాధన కోసం ముందడుగు వేశామని వివేక్ వెంకటస్వామి అన్నారు. అందరి సమిష్టి కృషితో వచ్చిన తెలంగాణను "బంగారు తెలంగాణ" అంటూ కేసీఆర్ అన్ని వ్యవస్థలను నాశనం చేశారని వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. కుటుంబ పాలన, అవినీతి పాలనతో రాష్ట్రాన్ని కేసీఆర్ దోచుకున్నారని, కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో ప్రజలు ఇబ్బందులుపడ్డారని వివేక్ వెంకట స్వామి మండిపడ్డారు. కమిషన్లకోసమే రిడిజైన్ చేశారని, ఎన్నికల్లో పోటీ అనేది అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# మైనంపల్లి స్వార్థంకోసం పార్టీమారాడు

**కేసీఆర్ టికెట్లు ఇస్తే మంచోడు, లేకుంటే చెడ్డోడా?**

**మెదక్, మల్కాజగిరి రెండు చోట్ల ఓడటం ఖాయం**

**75 నుండి 80 సీట్లతో బిఆర్ఎస్ గెలుపు తథ్యం**

**మల్కాజ్ గిరి ప్రజాఆశీర్వాద సభలో హరీశ్ రావు**

హైదరాబాద్,నవంబర్2 : కేసీఆర్ టికెట్లు ఇస్తే మంచోడు, లేకుంటే చెడ్డోడా అంటూ మైనంపల్లి పై మంత్రి హరీష్ రావ్ మండిపడ్డారు. మల్కాజ్ గిరి ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ఇక్కడ ఎన్నికలు మంచి మనసున్న మనిషి మాటలు, ముఠాల మనిషి మధ్య పోటీ అన్నారు. మైనంపల్లి స్వార్థం కోసం పార్టీ మారాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్, మల్కాజగిరి రెండు చోట్ల ఓడటం ఖాయమన్నారు. కేసీఆర్ టికెట్లు ఇస్తే మంచోడు, లేకుంటే చెడ్డోడా? అని ప్రశ్నించారు. 28 రోజులు కష్టపడి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. దత్తత తీసుకొని అభివృద్ధికి బాధ్యత తీసుకుంటా అని మంత్రి అన్నారు. ఏ సర్వే చూసినా 75 నుండి 80 సీట్లతో బిఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. కర్ణాటకలో కుర్చీల కొట్లాట జరుగుతున్నది. ఒకర్ని దించాలే, మరొకరిని ఎక్కించాలన్నారు. కేసీఆర్ రాకుంటే రియల్ ఎస్టేట్ ఢమాల్ అవుతుందని తెలిపారు. భూమికి బరువైన పంట పండుతున్నది. రైతు బంధు, రైతు బీమా తో వ్యవసాయం పండగ అయ్యిందని తెలిపారు పల్లె పల్లెన పల్లర్లు మొలిచే తెలంగాణలో అని నాడు పాటలు ఉండేవన్నారు. నాడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖాన అని ఉండే అన్నారు. నేడు ఆ పాటలు తిరగ రాయాల్సిన అవసరం వచ్చిందన్నారు. ఇవన్నీ ఎలా సాధ్యం అయ్యింది. మంత్రం వేస్తే అయ్యిందా, మాయ చేస్తే అయ్యిందా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వాలు రైతుల వద్ద డబ్బులు తీసుకున్నవి. మా ప్రభుత్వం రైతులకు డబ్బులు ఇచ్చిందన్నారు.

prajamantalau daily pages (03-11)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 11/3/2023 7:21 AM Page 4



# గెలుపే లక్ష్యంగా పార్టీల వ్యూహాలు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఇప్పుడు అన్ని పార్టీలకు ప్రతిష్టగా మారాయి. ఓటర్లను మభ్యప ఎట్టేందుకు ఖర్చుకు వెనకాడడం లేదు. రోజువారీ దావత్‌లు నిత్యకృత్యం అయ్యాయి. ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం లో అన్ని రకాల ప్రలోభాలకు రాజకీయ పార్టీలు సిద్దంగా ఉన్నాయి. మరోమారు అధికారం కోసం బిఆర్ఎస్ ప్రచార ఉధృతిని పెంచింది. సిఎం కెసిఆర్ ప్రచారంలో జోరు పెంచారు. కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలకు పదను పెట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ అభివృద్ధి వెనకబడుతుందన్న భయం కలిగిస్తున్నారు. కెటిఆర్,హరీష్ రావులు తోడుగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎలాగైనా అధికారం దక్కించుకోవాలని కాంగ్రెస్ దూకుడు పెంచింది. పార్టీ అగ్రనేతలు రాహుల, ప్రియాంక, మల్లి కార్జున ఖర్గేలు ఇప్పటికే ప్రచారం చేపట్టారు. దీనికితోడు చేరికలను ప్రోత్సహిస్తున్నారు. ప్రధానంగా బిజెపి నుంచి కాంగ్రెస్, బిఆర్ఎస్‌లలోకి వలసలు మొదలయ్యాయి. ఇకపోతే నియోజకవర్గాల్లో కులాలవారీగా ఓటర్ల జాబితాను సిద్దం చేసే పనిలో ప్రధాన పార్టీల నేతలు పడ్డారు. గ్రామాల వారీగా ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్నారు. ఇలా గెలుపు కోసం ప్రధాన పార్టీలు పక్కా వ్యూహాలతో పని ముందుకెళ్తున్నాయి. గెలుపోటముల్లో కీలక పాత్ర వహించే వలస ఓటర్ల సమాచార సేకరణపై పార్టీలు దృష్టి సారించాయి. తెలంగాణ వ్యాప్తంగా లక్షల మంది ఓటర్లు వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్నారు. వీరంతా ఎన్నికల సమయంలో వచ్చి ఓటేయడం ఆనవాయితీగా వస్తోంది. కొందరిని బలవంతంగా రప్పించి ఓటేయించుకుంటున్నారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను రప్పించడానికి వారి సామాజికవర్గానికి చెందిన సంఘాలతో ప్రధాన పార్టీల నాయకులు మంతనాలు చేస్తున్నారు. నోటిఫికేషన్ విడుదలైతే ప్రచారంలో తీరికలేకుండా ఉంటామని భావిస్తున్న నేతలు...ఇప్పటి నుంచే వారితో మంతనాలు సాగిస్తున్నారు. వలస వెళ్లిన వారు అనుకున్న సమయానికి పోలింగ్‌కు వచ్చే విధంగా ప్రణాళిక రచిస్తున్నారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ వచ్చేసింది. ముచ్చటగా మూడోసారి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. పదేళ్లుగా అధికారానికి దూరమైన కాంగ్రెస్...ఈ సారి ఎలాగైనా కేసీఆర్‌కు చెక్ పెట్టడమే లక్ష్యంగా పని చేస్తోంది. అటు బీజేపీ సైతం అధికారంలోకి రావాలన్న కృతనిశ్చ యంతో పని చేస్తోంది. గతేడాది జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో వలస ఓటర్లను ఆకర్షించిన ప్రధాన పార్టీలు...తమ గెలుపునకు అదే వ్యూహాలను అమలు చేస్తోంది. అవసరం అయిన చోట్ల గంపగుత్తగా... లేదంటే ఓటర్ల వారీగా డబ్బు ముట్టజెప్పేందుకు అభ్యర్థులు రకరకాల వ్యూహాలు పన్నుతున్నారు. ప్రస్తుతం జాబితా తయారీలో నిమగ్నమైన బృందాలు... త్వరలోనే పూర్తి నివేదికను అభ్యర్థులకు అందజేయ నున్నాయి. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో ఓటర్ల చిరునామాల సేకరణకు ఓ ప్రధాన పార్టీ ప్రత్యేక బృందాలను నియమించుకున్నాయి. ప్రతి గ్రామంలో ఇద్దరి నుంచి ముగ్గురు సభ్యులు బృందంగా ఏర్పడి... గ్రామాల వారీగా ప్రతి వలస ఓటరు చిరునామా, ఫోన్ నంబరుతో ఓ డేటాబేస్‌ను తయారు చేస్తున్నారు. ప్రత్యేక బృందానికి రెండు నెలల పాటు నెలవారీ వేతనం ఇస్తున్నారు. ఇందులో కులాల, మతాల ఆధారం గానూ లెక్కలు తీస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న వారికి ఇప్పటినుంచే మెసేజ్‌లు పెడుతున్నారు. నివేదిక ప్రకారం సామాజికవర్గాల వారీగా ఎంత మంది ఓటర్లున్నారో తెలుసు కొని వారందరూ తమకు మద్దతిచ్చేలా ఆయా వర్గాల నాయకులతో చర్చలు జరిపేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అన్ని పార్టీల అభ్యర్థులు తేలిన తర్వాతే తాము ఏ పార్టీకి మద్దతిస్తామన్న అంశంపై చెబుతా మని కుల సంఘాల నేతలు చెబుతున్నారు. వలస ఓటర్లు ఎక్కువగా ఉన్న ఓ మండలంలోని ఆయా గ్రామాల్లోని ఓటర్ల చిరునామాల సేకరణ ఓ బృందాన్ని నియమించుకున్నారు. వారికి భారీ ప్యాకేజ్‌ని సైతం ఇచ్చినట్లు తెలుస్తోంది. వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ ఓటర్లను స్వస్థలాలకు ఎన్నికల సమయంలో తీసుకుని రావడానికి సైతం ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాన పార్టీ నుంచి టిక్కెట్ దక్కించున్న నాయకులు సైతం వలస ఓటర్ల జాబితాను తయారు చేసే పనిని ఎన్నికల బృందానికి అప్పగించారు. అత్యధికంగా ఒక్కో నియోజకవర్గంలో 5 నుంచి 40 వేలకుపైగా వలస ఓటర్లు ఉంటారని ప్రధాన పార్టీలు లెక్కతేల్చాయి. వీరంతా హైదరాబాద్, భీవండి, ముంబయి, సూరత్, షోలాపూర్ తదితర ప్రాంతాల్లో బతుకుదెరువుకు వెళ్లారు. కనీసం సుమారు 25 వేల వరకు వలస ఓటర్లు ఉంటారని రాజకీయ నాయకులు అంచనా వేస్తున్నారు. వీరిలో కొందరు హైదరాబాద్, మాచర్ల, విజయవాడ, విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో ఉపాధి నిమిత్తం వలసవెళ్లారు. వలస ఓటర్లతో ఇప్పటి నుంచే టచ్‌లో ఉంటూ ఎన్నికలకు రెండు, మూడు రోజుల ముందుగానే స్వస్థలాలకు తీసుకొచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఆసక్తి ఉన్నవారు, గతంలో పార్టీ సానుభూతిపరులుగా ఉన్న వారిని ప్రచారానికి సైతం రావాలని ఆహ్వానిస్తున్నారు. వారికి ఇస్తామన్న మొత్తాన్ని అక్కడికక్కడే ఇచ్చేందుకు పార్టీలు వెనుకాడటం లేదు. ఇలా మొత్తంగా వలస ఓటర్ల లెక్కలు, చిరునామాలు, ఫోన్ నంబర్లు సేకరించే పనిలో ప్రధాన పార్టీల విభాగాలు చురుకుగా పనిచేస్తు న్నాయి. వీరిని ఎవరు రప్పిస్తే వారు గెలిచి నట్లుగా భావిస్తున్నారు. వీరిని ఎవరు రప్పింయుకుంటే వారికి గంపగుత్తగా ఓటేస్తారని అనుకుంటు న్నారు. ఈ నెల 30 ఒకే దఫాలో పోలింగ్ జరుగనుంది. దీంతో ఈ నెల మొదటి వారంలోగా ఎవరెవరిని సంప్రదించాలన్నది ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఇందుకు ఖర్చుకు వెనకాడకుండా ముందు వరసలో బిఆర్ఎస్ ఉంది. బిఆర్ఎస్‌లో ఓ విభాగం చురుకుగా దీనిని చేపట్టింది. మొత్తంగా గ్రామాలకు ఓటర్లను రప్పిస్తే గెలుపోటములపై ప్రభావం తప్పకుండా ఉంటుందన్న భావన ఉంది. ఇకపోతే స్థానికంగా ఉన్న ఓటర్లకు తాయిలాల తో గాలం వేస్తున్నారు. గిఫ్టుల రూపం లో అందచేస్తున్నారు. అలాగే నగదు రూపంలోనూ ముట్టచెబుతు న్నారు. మొత్తగా గతంకన్నా ఈ ఎన్నికలు చాలా ఖరీదు కానున్నాయన్న అంచనాలు ఉన్నాయి.

# అమూల్య భారత రత్నం అమర్త్య సేన్

## నవంబర్ 3.. అమర్త్య సేన్ జన్మదినం



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

భారత దేశం గర్వించదగిన శాస్త్రవేత్తలలో ప్రముఖులు అమర్త్యసేన్.ఆయన భారతీయ తత్త్వ శాస్త్రవేత్త, ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి స్వీకరించిన తొలి భారతదేశపు ఆర్థిక శాస్త్రవేత్త. 1998లో కరువు, మానవ అభివృద్ధి సిద్ధాంతము, సంక్షేమ ఆర్థిక శాస్త్రము, పేదరికమునకు కారణములు, పొలిటికల్ లిబరలిజం లలో చేసిన విశేష కృషికి 1999 లో నోబెల్ బహుమతి లభించింది.

1933 నవంబర్ 3న బెంగాల్‌లోని శాంతినికేతన్ లో జన్మించిన అమర్త్య సేన్ 1941లో ఉన్నత పాఠశాల విద్య ఢాకాలో పూర్తి చేసుకొన్నారు. 1947లో దేశ విభజన తర్వాత భారత దేశానికి తిరిగివచ్చి విశ్వభారతి, ప్రెసిడెన్సీ కళాశాలలలో అభ్యసించారు. కేంబ్రిడ్జిలోని ట్రినిటి కళాశాలలో 1956 గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నారు. 1959లో పి.హెచ్.డి పట్టా పుచ్చుకున్నారు. సేన్ మాతామహుడు క్షితిమోహన్ సేన్ మధ్య యుగ చరిత్రలో పండితుడు. ఆయన రవీంద్రనాథ్ టాగూర్ కు సన్నిహితుడు. సేన్ తల్లి అమితా సేన్, తండ్రి అశుతోష్ సేన్. తండ్రి ఢాకా విశ్వ విద్యాలయంలో రసాయన శాస్త్రము బోధించేవారు.



1971 లో ఆయన లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా చేరారు. అక్కడ 1977 వరకు బోధించాడు. 1977 నుండి 1988 వరకు, ఆక్స్ఫర్డ్ విశ్వ విద్యాలయంలో బోధించారు. అక్కడ మొదట ఎకనామిక్స్ ప్రొఫెసర్, నఫిల్డ్ కాలేజీ ఫెలో , తరువాత పొలిటికల్ ఎకానమీ ప్రొఫెసర్, ఫెలో ఆల్ సోల్స్ కళాశాల, ఆక్స్ఫర్డ్ 1980 నుండి 1987 లో, సేన్ థామస్ డబ్ల్యూ. లామోంట్ యూనివర్శిటీ ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా హార్వర్డ్‌లో చేరారు. 1998 లో కేంబ్రిడ్జ్‌ని మాస్టర్ ఆఫ్ ట్రినిటీ కాలేజీగా నియమించబడ్డారు. ఆక్స్‌బ్రిడ్జ్ కళాశాల యొక్క మొదటి ఆసియా వాసిగా అధిపతి అయ్యారు . జనవరి 2004 లో, సేన్ హార్వర్డ్‌కు తిరిగి వచ్చారు.

సంక్షేమ ఆర్థిక శాస్త్రం, సామాజిక ఎంపిక సిద్ధాంతం , ఆర్థిక మరియు సామాజిక న్యాయం, కరువు యొక్క ఆర్థిక సిద్ధాంతాలు , నిర్ణయ సిద్ధాంతం, అభివృద్ధి ఆర్థిక శాస్త్రం, ప్రజారోగ్యం మరియు దేశాల శ్రేయస్సు యొక్క చర్యలకు సేన్ కృషి చేశారు. సంక్షేమం వైపు, పేదరికం, నిరుద్యోగం వైపు అమర్త్య సేన్ కృషి అమోఘమైనది. సంక్షేమ అర్థశాస్త్రం వైపు దృష్టి సారించి ప్రజలకు కనీస అవసరాలు ఎలాగో ప్రజాస్వామిక హక్కులు కూడా అంతే ముఖ్యమని ఉద్ఘాటించాడు. ప్రపంచంలోని అన్ని దేశాలు తమతమ రక్షణ బడ్జెట్ ను తగ్గించాలని హితవు పలికారు. పేదరిక స్థాయిని నిర్ధారించడానికి అమర్త్య సేన్ సోషల్ ఛాయిస్ అనే నూతన సూత్రీకరణను ప్రవేశపెట్టారు. పేదరికానికి, కరువుకు ప్రధాన కారణం ఆహార ధాన్యాల కొరత కాదని, ఉపాధి లేక పోవడంతో ప్రజల వద్ద కొనుగోలు శక్తి లేక పోవడమే ప్రధాన కారణమని తమ అధ్యయనాల ద్వారా నిరూపించారు. ప్రాథమిక విద్య, ఆరోగ్యం ఏ దేశ అభివృద్ధిలో నైనా కీలక పాత్ర వహిస్తాయని ఉద్ఘాటించారు. నీతిశాస్త్రం, తత్వశాస్త్రాల వెలుగులో అభివృద్ధి అర్థశాస్త్రానికి కొత్త రూపం చేర్చారు. 1943లో బెంగాల్ లో కరువు సంభవించి నప్పుడు అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం నియమించిన ఎంక్వైరీ కమిషన్... సకాలంలో వర్షాలు లేక పోవడం, బర్మా నుండి ధాన్యం దిగుబటి కాకపోవడం వంటి కారణాలను చూపించగా, అమర్త్యసేన్ దానికి పూర్తిగా విరుద్ధమైన కారణాలను అర్థశాస్త్ర పరంగా విశ్లేషించారు. కరువు అనేది ఆహారం లేకపోవడం వల్లనే కాదు, ఆహారాన్ని పంపిణీ చేసే యంత్రాంగాల్లో నిర్మించిన అసమానతల నుండి అని వాదించారు. ఆహార ధరలను పెంచిన పట్టణ ఆర్థిక వృద్ధి కారణంగా బెంగాల్ కరువు ఏర్పడిందని, తద్వారా వేతనాలు అందనపుడు లక్షలాది మంది గ్రామీణ కార్మికులు ఆకలితో చనిపోతారని సేన్ వాదించారు.

సంక్షేమ అర్థశాస్త్రానికి కొత్త రూపం ఇచ్చారు. కరువు కారణాలపై ఆయన చేసిన ముఖ్యమైన పనితో పాటు, ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం ప్రచురించిన " మానవ అభివృద్ధి నివేదిక " ను రూపొందించడంలో అభివృద్ధి ఆర్థిక శాస్త్రంలో సేన్ చేసిన కృషి గణనీయమైన ప్రభావాన్ని చూపింది. పౌరులు ఓటు వేసే సామర్థ్యాన్ని కలిగి ఉండాలంటే, వారు మొదట "విధులు" కలిగి ఉండాలని, ఈ "విధులు" విద్య లభ్యత వంటి చాలా విస్తృతమైనవని, ఎన్నికలకు రవాణా వంటి ప్రత్యేకమైనవి ఉండాలని, అలాంటి అడ్డంకులు తొలగించ బడినప్పుడు మాత్రమే పౌరుడు స్వేచ్ఛా వాతావరణంలో మనగలరని వివరించారు. జిడిపి లేదా తలసరి ఆదాయం వంటి కొలమానాలపై దృష్టి పెట్టడం కంటే, వ్యక్తులు అనుభవించే నిజమైన స్వేచ్ఛను అభివృద్ధి చేసే ప్రయత్నంగా అభివృద్ధిని చూడాలని సేన్ వాదించారు. రాజకీయ స్వేచ్ఛలు, ఆర్థిక సౌకర్యాలు, సామాజిక అవకాశాలు, పారదర్శకత హామీలు మరియు రక్షణ భద్రత అనే ఐదు నిర్దిష్ట రకాల స్వేచ్ఛలను సేన్ వివరించారు.

రాజకీయ స్వేచ్ఛలు ప్రభుత్వంలో స్వరం కలిగి ఉండటానికి, అధికారులను పరిశీలించగల సామర్థ్యాన్ని సూచిస్తాయి. ఆర్థిక సౌకర్యాలు మార్కెట్‌లోని వనరులు మరియు మార్కెట్ విధానం రెండింటికీ సంబంధించినవి. దేశంలో ఆదాయం మరియు సంపదపై ఏదైనా దృష్టి పెడితే ప్రజలకు ఆర్థిక సౌకర్యాలు పెరుగుతాయి. సామాజిక అవకాశాలు ప్రజలకు ఆరోగ్య సంరక్షణ లేదా విద్య వంటి ప్రయోజనాలను అందించే సంస్థలతో వ్యవహరిస్తాయి, వ్యక్తులు మంచి జీవితాలను గడపడానికి వీలు కల్పిస్తాయి. పారదర్శకత హామీలు వ్యక్తులు కొంతవరకు నమ్మకంతో మరియు పరస్పర పరిజ్ఞానం గురించి సంభాషించడానికి అనుమతిస్తాయి. రక్షణ భద్రత అనేది సామాజిక భద్రత వలల వ్యవస్థ, ఇది పేదరికంతో బాధపడుతున్న సమూహాన్ని భయంకరమైన దు:ఖానికి గురిచేస్తుంది. అని నిర్దిష్ట స్వేచ్ఛలను సేన్ వివరించారు. పేదవారికి ఆర్థిక పరిస్థితులను మెరుగు పర్చడానికి ఉపయోగ కరమైన సమాచారాన్ని అందించే పేదరికాన్ని కొలిచే పద్ధతులను సేన్ రూపొందించారు.

ప్రేమ పునాదిగా పంచబడే న్యాయం ఒడంబడిక ద్వారా పంచబడే న్యాయం కంటే విలువైనదని, అశోకుడు బుద్ధిస్టు సూత్రాలపై ఏర్పరచిన రాజ్యంలో 'ప్రజాసంక్షేమం బలంగా అంతర్లీనమై ఉంటుందని, అక్బర్ సెక్యులర్ న్యాయ పునాదులు వేసిన చక్రవర్తి అని, సర్వమత సమానత్వ సూత్రీకరణను రూపొందించిన తాత్వికుడని, ఇటలీలో 1600 సంవత్సరంలో బ్రూనోను మత విశ్వాసాలను ధిక్కరిస్తూ హేతుబద్ధ ఆలోచనలను ప్రకటించినందుకు సజీవంగా కాల్చి చంపుతున్న కాలంలోనే... అక్బరు అద్భుత లౌకిక జాతీయ వాదానికి పునాదులు వేసాడని, భగవద్గీత లోని కృష్ణుని యుద్ధ నీతి పాజిటివ్ న్యాయ సిద్ధాంతం కాగా. గాంధీ అహింసలోనే హింసావాదం దాగి ఉందని అమర్త్య సేన్ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

1998లో అత్యున్నతమైన నోబెల్ బహుమతి స్వీకరించారు.

1999లో భారత ప్రభుత్వపు భారత రత్న అవార్డుకు ఎంపికైనారు. 2000లో లియోంటీఫ్ ప్రైజ్, 2000లో అమెరికా దేశపు ఐసెన్ హోవర్ మెడల్ పొందారు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




**' ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# సమయస్ఫూర్తి



గంగాపురం అడవుల్లో ఒక కుందేలు ఉండేది. అది ఒకరోజు అడవిలో ఎగురుతూ దుముకుతూ గడ్డిలో ఆడుకుంటున్నది. ఇంతలో అటువైపు ఒక సింహం వచ్చింది. సింహాన్ని చూసిన కుందేలు భయపడింది. గజగజ వణక సాగింది. సింహం మరింత వేగంగా కుందేలు వైపు రాసాగింది.

కుందేలుకు ఏం చేయాలో తోచక పరుగెత్తడం ప్రారంభించింది. ఇది చూసిన సింహం కూడా కుందేలు వెంట పడ్డది. ఈరోజుకు కుందేలే తన ఆహారమని భావించుకొని కుందేలును ఎలాగైనా చంపి తినాలనుకున్నది. ఇలా కొంత దూరం పరుగెత్తేటప్పటికీ కుందేలుకు ఆయాసం వచ్చింది. తాను ఇంకా ఎంతో దూరం పరుగెత్తలేనని ఈరోజు తాను సింహానికి ఆహారమైపోవడం తప్ప మరో మార్గం లేదని అనుకున్నది.

అయినప్పటికీ బతుకు మీద ఆశతో ఇంకా పరుగెత్త సాగింది. అలా పరుగెత్తుతుండగా గడ్డి మేస్తున్న ఒక గేదెల మంద కనబడ్డది. అడవిలో మేసి మేసి అవి బలిష్టంగా తయారయి ఉన్నాయి. వంపులు తిరిగిన వాటి కొమ్ములు వాడిగా మొన తేలి ఉన్నాయి. కుందేలుకు బుర్రలో తళుక్కున ఒక ఆలోచన మెరిసింది. గేదెల దగ్గరికి వెళ్లి తన పరిస్థితిని వివరించి తనను సింహం బారి నుండి ఎలాగైనా కాపాడాలని వేడుకుంది.

కానీ సింహం అనేటప్పటికీ గేదెలు కూడా భయపడ్డాయి. అవి కూడా పరుగెత్తాలని చూసాయి. కుందేలు వాటి కాళ్లు పట్టుకొని బతిమాలాడింది. మీరు పరిగెత్తితే నాతో పాటు మిమ్మల్ని కూడా సింహం చంపి తింటుందని అన్నది. మీరు సింహం కంటే బలంగా ఉన్నారు. సింహం ఒకే ఒక్కటి. కానీ గేదెలు పది ఉన్నాయి. మీ కొమ్ములు వాడిగా మొనదేలి ఉన్నాయి. కొమ్ములతో సింహాన్ని పొడిస్తే పేగులు బయట పడి, రక్తం కారి చచ్చిపోతుంది.

ఒకేసారి సింహం మీద దాడి చేస్తే అదే కాళ్లకు బుద్ధి చెప్పి పారిపోతుంది. ఐకమత్యంగా ఉండి పోరాడితే ఎంతటి బలవంతుడినైన ఓడించవచ్చు. చీమలన్నీ కూడి పామును చంపిన ఉదంతం మీకు తెలుసు కదా! అందుకే భయపడకుండా వస్తున్న ఆ సింహాన్ని ఎదిరించండి. కొమ్ములతో సింహం మీద దాడి చేయండి అని కుందేలు, గేదెలకు హిత బోధ చేసింది. గేదెలు కూడా ఆలోచనలో పడ్డాయి. నిజమే... కుందేలును చంపిన తర్వాత సింహం మన మీద కూడా దాడి చేయొచ్చు కదా! అనుకున్నాయి. అందుకే కుందేలు చెప్పినట్టు ఒకేసారి సింహం మీద దాడి చేయాలని నిర్ణయించుకున్నాయి. ఇంతలో సింహం అటువైపు రానే వచ్చింది. కుందేలును పట్టుకోవాలని ప్రయత్నించింది. కానీ గేదెలన్నీ అడ్డుగా నిలిచి కుందేలును కాపాడే ప్రయత్నం చేశాయి. సింహానికి కోపం నషాలానికి ఎక్కింది. కుందేలును వదిలి గేదెల మీద దాడికి పూనుకున్నది. వెంటనే గేదెలన్నీ ఒకేసారి సింహం మీద దాడికి పూనుకున్నాయి. తమ వాడి కొమ్ములతో సింహం మీద విరుచుకుపడ్డాయి. గేదె కొమ్ములు కుచ్చు కోవడంతో సింహం శరీరం రక్తసిక్తమైంది. సింహం వెన్నులో మొదటిసారిగా వణుకు మొదలైంది. తాను ఇలాగే మరికొంత సేపు గేదెలతో పోరాడితే తన ప్రాణం పోవడం ఖాయం అనుకున్నది. తోక ముడవడమే మేలు అనుకున్నది. మరొక్క క్షణం ఆగకుండా వెనక్కి తిరిగి పరుగెత్తడం ప్రారంభించింది. గేదెలు కూడా కొంత దూరం సింహాన్ని వెంటాడాయి. సింహం మరింత వేగంగా పరిగెత్తుతూ దట్టమైన అడవిలోకి పారిపోయింది. తామెప్పుడూ ఊహించని విధంగా సింహాన్నే ఎదిరించినందుకు గేదెల సంతోషానికి అవధులు లేకుండా పోయింది.

ఇక ఇంకెప్పుడూ సింహం తమ జోలికి రాదనుకున్నాయి. కుందేలు కూడా సంతోషంతో తనను కాపాడిన గేదెలకు కృతజ్ఞతలు చెప్పుకున్నది. కానీ గేదెలు మాత్రం కుందేలును, దాని సమయస్ఫూర్తిని ఎంతో మెచ్చుకున్నాయి. ఈరోజు సింహాన్ని ఎదిరించామంటే అది కుందేలు ఇచ్చిన సలహా, అందించిన ధైర్యమే కారణమని అన్నాయి. విపత్కర పరిస్థితిలో కూడా తన తెలివతేటలతో, సమయస్ఫూర్తితో తనను తాను కాపాడు కోవడంతో పాటు, తమకు ధైర్యాన్ని నూరి పోసినందుకు మరొక్క సారి కుందేలుకు గేదెలు కృతజ్ఞతలు చెప్పుకున్నాయి.

పోరెడ్డి అశోక్,
ఆదిలాబాద్.9441473049

# ఊహ కలిగినప్పటి నుంచే అసూయ తగదు

## (ఆధ్యాత్మికం )

తిరుపతి,నవంబరు2 : బాల్యంలో ఊహ కలిగినప్పటి నుంచే అసూయ మొదలవుతుంది. అమ్మ ఒక పిల్లవాడిని ముద్దు చేస్తే మరొకరికి అసూయ, అసహనం కలుగుతాయి. రుక్మిణిపై అసూయ కారణంగానే శ్రీకృష్ణుణ్ని సత్యభామ వీధిలో విక్రయించి, తులాభారం వరకు తీసుకెళ్ళింది. అసూయను పూర్తిగా త్యజించి అప్రమత్తంగా ఉండేవారు సమస్త విశ్వంలోని ప్రేమను పరిపూర్ణంగా ఆస్వాదిస్తారు. దాన్ని నిస్వార్థంగా పంచగలుగుతారు.'అసూయ కలిగినవాళ్లు ప్రశాంతంగా ఉండలేరు. ఎప్పుడూ అసంతృప్తితో, ప్రతీకారేచ్ఛ తో, సందర్భం కోసం ఎదురు చూస్తుంటారు. తమకు ఎంత ఉన్నా ఎదుటివారికి ఉన్న 'కొంత'ను చూసి అసంతృప్తితో రగిలిపోతుంటారు. నూరుగురు అన్నదమ్ములు, రాజ్యం, సకల సంపదలున్న దుర్యోధనుడు- దాయాదులైన పంచ పాండవులకు సూది మొన మోపినంత భాగం కూడా ఇవ్వననడం అసూయకు పరాకాష్ఠ. అసూయతో సాధించేది శూన్యమని గ్రహించలేకపోవడం మూర్ఖత్వం. అసూయ కట్టెకు అంటుకున్న నిప్పు లాంటిది. అసూయకు ఆశ్రయం ఇస్తే వారిని అది చెదపురుగులా తొలుస్తూ, ఆఖరికి అస్తిత్వాన్నే ప్రశ్నార్థకం చేస్తుంది. మానవ స్వభావం విచిత్రంగా ఉంటుంది. ఇతరులతో పోల్చుకుంటూ అసూయతో మనిషి కుంగిపోతాడు. దురాశతో లోభిగా మారి వ్యధ చెందుతాడు. అహంకారంతో ఆత్మీయులతో విరోధం పెంచుకుని చివరి దశలో ఒంటరివాడై విలపిస్తాడు. అసత్యాలతో విజయం సాధిద్దామనుకుని భంగపడతాడు. సంతోషమే సగం బలమని గ్రహించలేక అపార్థాలతో సమస్యలు సృష్టించుకుంటాడు. సంకుచిత మనస్తత్వంతో తప్పులు చేస్తూ కష్టాలు కొనితెచ్చుకుని తన గొయ్యి తానే తవ్వుకుంటాడు. పూర్వకాలంలో ధర్మాన్ని కాపాడేందుకు, సత్యవ్రతాన్ని ఆచరించేందుకు సమస్యల వలయంలో చిక్కుకున్న ధర్మాత్ములు భగవంతుడి కృపతో కష్టాల కడలిని దాటి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. నేటికాలంలో అందుకు భిన్నంగా అధర్మవర్తనులైనవారు సమస్యల వలయంలో చిక్కుకుని కాలగర్భంలో కలిసిపోతున్నారు.

# కాంగ్రెస్‌లోకి పెరుగుతున్న వలసలు

## బిఆర్ఎస్ ఓటమి లక్ష్యంగా కాంగ్రెస్ ప్లాన్



హైదరాబాద్.నవంబర్2 : తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం తక్కువగా ఉండటం.. రోజులు దగ్గర పడడంతో రాజకీయ పార్టీల్లో జోరు పెరిగింది. ప్రధానంగా ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో కాంగ్రెస్ పనిచేయడంతో రాజకీయ పరిణామాలు మారిపోతున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్న భావనలో ఉన్న నేతలు తము ఉన్న పార్టీలను వదిలి కాంగ్రెస్‌లో చేరిపోతున్నారు. ఈ క్రమంలో బిజెపి మరింత బలహీనపడిపోతోంది. బిజెపితో లాభం లేదన్న భావనలో నేతలు ఉన్నారు. దీంతో నేతలు ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో.. ఎక్కడికి జంప్ అవుతారో తెలియని పరిస్థితి. ఈసారైనా టికెట్ దక్కుతుందేమో.. అధినేత కనికరిస్తారేమో అని ఎదురుచూసిన నేతలు పార్టీ హైకమాండ్ కనీసం పట్టించుకోకపోవడంతో ఇక చేసేదేమీ లేక పక్కచూపులు చూస్తున్నారు. ఎన్నికల ముందు అధికార పార్టీలోకి భారీగానే చేరికలు ఉంటాయన్నది జగమెరిగిన సత్యమే. అయితే.. ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే అధికార బీఆర్ఎస్ నుంచి, ప్రతిపక్ష బీజేపీ పార్టీల నుంచి ఊహించని రీతిలో నేతలంతా కాంగ్రెస్‌లోకి క్యూ కట్టేస్తున్నారు. తాజాగా వివేక వెంకటస్వామి కాంగ్రెస్‌లోకి జంప్ అయ్యారు. నాగం తదితరులు బిఆర్ఎస్‌లో చేరారు. అటుఇటుగా చేరికలు కొనసాగుతున్నాయి. ఇటువారు అటు..అటువారు ఇటు అన్నట్లుగా సాగుతోంది. ఇప్పటికే ఈ రెండు పార్టీలకు చెందిన ముఖ్య నేతలు కండువాలు కప్పుకోగా..

తాజాగా బీజేపీ నుంచి కొందరు,బీఆర్ఎస్ నుంచి మరికొందరు బిగ్ షాట్‌లు హస్తం గూటికి చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. దీనికితోడు రాహుల్ గాంధీ హైదరాబాద్‌లో చేరికలకు పదను పెడుతున్నారని సమాచారం వస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన నేతలంతా కాంగ్రెస్‌లో చేరేందుకు ఉత్సుకత చూపుతున్నారు. బిజెపి నుంచి బిఆర్ఎస్‌లో చేరిన మోత్కుపల్లి నర్సింహులు మరోమారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలు అయితే మారారు కానీ.. ఏళ్లు గడుస్తు న్నా కొందరికీ ఎలాంటి ప్రాధాన్యత దక్కలేదనే ఆరోపణలు మాత్రం అభిమానుల నుంచి వస్తున్నాయి. 2023 ఎన్నికల్లో అయినా తమను గుర్తించి టికెట్లు ఇవ్వడం లేకుంటే కనీస ప్రాధాన్యత అయినా పార్టీ పెద్దలు ఇస్తారని భావించినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో ఇక కాషాయ కండువా కప్పుకున్న వారు, లాభం లేదనుకున్నవారు కారు దిగేయాలని భావించారు. సరిగ్గా ఈ పరిస్థితుల్లోనే ఒకప్పుడు కలిసి పనిచేసిన తన మిత్రులతో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి టచ్‌లోకి వెళ్లారు. ఆయా నియోజక వర్గాల్లో హవా ఎలా ఉంది..? టికెట్ ఇస్తే పరిస్థితి ఏంటి..? గెలిచే అవకాశాలు ఏ మాత్రం ఉన్నాయనే విషయాలను నిశితంగా లెక్కలేసి మరీ కాంగ్రెస్ అధిష్టానం వారిని పార్టీలోకి తీసుకుంటోంది. ఇకపోతే ఇప్పటికే బీఆర్ఎస్‌లో పరిస్థితులు సర్లేకపోవడంతో తుమ్మల కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సంగతి తెలిసిందే. మొత్తానికి చూస్తే.. ఎన్నికల ముందు కాంగ్రెస్‌లోకి మాత్రం చేరికలు భారీగానే సాగుతున్నాయ్.

# అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి

**ఎస్పీ కిరణ్ ఖరే**



**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 02 (ప్రజామంటలు):** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసులు, పారామిలటరీ బలగాలు అప్రమత్తంగా, సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. గురువారం కాళేశ్వరం పోలీస్ స్టేషన్ తో పాటు సీఆర్పీఎఫ్ క్యాంపు ను, అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ ను ఓఎస్డీ అశోక్ కుమార్ తో కలిసి ఎస్పి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.... ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని, సరిహద్దు పోలీసులతో సమన్వయంతో పని చేయాలని, ఎన్నికల నేపథ్యంలో మావోయిస్టుల నుంచి ఏలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియ మావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తు న్నామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ జరుగుతుందని, ఎవరూ ఓటర్లను ప్రలోభపెట్టే ఏలాంటి చర్యలకు దిగవద్దని, పట్టుబడితే సంబంధిత వ్యక్తు లపై కేసులు నమోదు చేస్తామన్నారు. సరైన ఆధారాలు లేకుండా రూ. 50 వేల కంటే ఎక్కువ మొత్తంలో డబ్బులను తీసుకెలితే సీజ్ చేస్తామన్నారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళ్తున్న వారు సరైన ప త్రాలతో డబ్బులు తీసుకెళ్లాలని సూచించారు. నగదుకు సంబంధించిన త గిన ఆధారాలు, ధ్రువపత్రాలను వెంటే ఉంచుకోవడం మంచిదని అన్నారు. చెక్ పోస్ట్ అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని, ఎప్పుడూ అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు, సిబ్బందికి ఎస్పి సూచించారు. ఈ కార్యక్రమంలో మహదేవ్ పూర్ సిఐ కిరణ్, కాళేశ్వరం ఎస్సై లక్ష్మణ్ రావు, సీఆర్పీఎఫ్ ఎస్సై రామకృష్ణ, సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవసమితి జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ జనగామ జిల్లా, లింగాల ఘన్‌పూర్ మండలం, నెల్లుట్ల గ్రామంలో ప్రముఖ సినీ నటులు, జబర్దస్త్ నూక రాజు ఆస్య త్రైత సిద్ధాంత ప్రబోధ తరంగాలు గ్రంధంను అందజేత.

# నామినేషన్ ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారిణి ప్రావీణ్య**

**నేటి నుండి నామినేషన్ల స్వీకరణ**

**10వ తేదీన నామినేషన్ల స్వీకరణ ఆఖరు**

**ఉపసంహరణకు తుది గడువు నవంబర్ 15**

**అభ్యర్థితో 104 మందికి మాత్రమే అనుమతి**

**సిసి కెమెరాలు పటిష్ట బందోబస్తు నడుమ ఈ ప్రక్రియ**



**హన్మకొండ నవంబర్ 02 (ప్రజామంటలు):** శాసన సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి అశ్విని తానాజీ వాకాడే, ఏఆర్ఓ విద్యాసాగర్ సంబంధిత ఎన్నికల సిబ్బందితో కలిసి వర్ధన్నపేట తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని, క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... నవంబర్ నెల 3వ తేదీన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని, నవంబర్ 10వ తేదీన నామినేషన్ల స్వీకరణ ముగుస్తుందని తెలిపారు. అభ్యర్థులు తమ నామినేషన్లను నవంబర్ 10వ తేదీ సా.3:00 గం. లోపునే దాఖలు చేయాలన్నారు. 13 వ తేదీన నామినేషన్ ల స్క్రూటినీ ఉంటుందని 15 వ తేదీన నామినేషన్ ల ఉపసంహరణకు తుది గడువని తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థుల సౌకర్యార్థం నామినేషన్ కేంద్రాలలో హెల్ప్ డెస్కను కూడా ఏర్పాటు చేశామని నామినేషన్ దాఖలుకు ముందు అభ్యర్థులు తమ నామినేషన్లను హెల్ప్ డెస్క్ లో క్రాస్ చెక్ చేయించుకోవాలన్నారు. ఒక అభ్యర్థి గరిష్టంగా నాలుగు నామినేషన్ సెట్లను దాఖలు చేయవచ్చని తెలిపారు. నామినేషన్ల దాఖలుకు అభ్యర్థితో పాటు 5గురికి (104)కు మాత్రమే అనుమతి ఉందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కెమెరాలు పటిష్ట బందోబస్తు నడుమ ఈ ప్రక్రియ నిర్వహించే విధంగా చర్యలు తీసుకుటున్నట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల దూరం నుండి కేవలం 3 వాహనాలనే అనుమతిస్తామని చెప్పారు. ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సంజీవ్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సింహగర్జనకు బయలుదేరిన చిగురుమామిడి విశ్వకర్మలు



**చిగురుమామిడి నవంబర్ 02 (ప్రజామంటలు):** హైదరాబాద్ నాగోల్ లోని శుభం గార్డెన్లో గురువారం జరిగే విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహాజన సింహ గర్జన భారీ బహిరంగ సభకు విశ్వబ్రాహ్మణ హక్కులకై అభివృద్ధికై మేము సైతం అంటూ చిగురుమామిడి విశ్వబ్రాహ్మణులు కదిలారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఇప్పటివరకు విశ్వకర్మలకు ఎలాంటి పథకాలు గాని జీవనోపాధి గాని కల్పించలేదు రాజకీయంగా సామాజికంగా వెనుకబడుతున్న విశ్వకర్మలకు తగిన హక్కులు, హోదా కల్పించాలని పోరాడుతున్న ఈ బహిరంగ సభకు జిల్లా అధ్యక్షులు పాములపర్తి వేణుగోపాలచారి, మహిళా అధ్యక్షురాలు సామనపల్లి లక్ష్మి తో పాటు చిగురుమామిడి విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి సదాచారి, ఉపాధ్యక్షులు అనువోజు బాలకృష్ణమాచారి, చిగురుమామిడి గ్రామ అధ్యక్షులు పోలోజు సదాచారి, మండలపోరం అధ్యక్షుడు మయోజుల వెంకన్న, కరీంనగర్ అర్బన్ అధ్యక్షుడు గర్రెపల్లి శ్రీనివాస్, రామడుగు మండల అధ్యక్షుడు జూపాక ఆంజనేయులు, గంగాధర మండల అధ్యక్షుడు పాములపర్తి రవీందర్, గన్నేరువరం మండల అధ్యక్షుడు గోగులకొండ సత్యనారాయణ, కార్పెంటర్ అసోసియేషన్ కరీంనగర్ అధ్యక్షుడు గోగులకొండ శ్రీనివాస్ చారి, విశ్వకర్మ నాయకులు శంకరయ్య, శ్రీహరి, తిరుపతి, రాజు, శ్రీనివాస్, బ్రహ్మచారి, మోహన్, విజయ్, సంతోషిని, అనిత, రజిత తదితరులతో పాటు జిల్లా వ్యాప్తంగా పలు మండలాల నుండి విశ్వకర్మలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 4న సీపీఐ నియోజకవర్గ స్థాయి కౌన్సిల్ సమావేశం

**హాజరుకానున్న చాడ వెంకటరెడ్డి**



**ఎల్కతుర్తి నవంబర్ 02 (ప్రజామంటలు):** కాంగ్రెస్ తో సీపీఐ పొత్తులు పూర్తి స్థాయిలో కొలిక్కి రానందున సీపీఐ కార్యకర్తలు సమయమనం పాటించాలి. ఈ నెల 4న సీపీఐ నియోజకవర్గ స్థాయి కౌన్సిల్ సమావేశం హాజరుకానున్న చాడ వెంకటరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు. ప్రజాస్వామ్య పరిరక్షణ రాజ్యాంగాన్ని కాపాడుట కోసం దేశ వ్యాప్తంగా వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తుల ఏకీకరణతో సీపీఐ ఇండియా కూటమిలో భాగస్వామ్యం కలిగి ఉన్నదని, దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎన్నికలు ఉన్నందున దేశంలో బిజెపిని,రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు సీపీఐతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పొత్తు పెట్టుకొనేందుకు ముందుకు వచ్చినదని, సీపీఐ, కాంగ్రెస్ జాతీయ,రాష్ట్ర నాయకత్వంతో సంప్రదింపులు జరిపారని, సీపీఐ నాయకత్వం రాష్ట్రంలో సీపీఐ కి 4 స్థానాలు కావాలని కాంగ్రెస్ ముందు ప్రతిపాదనలు పెట్టినందున సీట్ల కేటాయింపు విషయంలో కాంగ్రెస్ కాలయాపన చేస్తుందని, సీపీఐ కోరిన స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిందని,పొత్తు ధర్మాన్ని విస్మరిస్తే లక్ష్యం దెబ్బ తింటుందని ఆ దిశగా కాంగ్రెస్ ఆలోచించాలని, పొత్తుల విషయం ఇంకా పూర్తి స్థాయిలో ఓ కొలిక్కి రానందున సీపీఐ నాయకులు, కార్య కర్తలు సంయమనం పాటించాలని, రాష్ట్ర పార్టీ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండి సీపీఐ శ్రేణులు పనిచేయాలి. ఈ నెల 4వ తేదీన హుస్నాబాద్ లోని సీపీఐ కార్యాలయంలో హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి జిల్లా కౌన్సిల్ సభ్యుల సమావేశం జరుగుతుందని, ఆ సమావేశంనకు ముఖ్య అతిథిగా సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హాజరవుచున్నారని ఆ సమావేశంలో చాడ వెంకటరెడ్డి నియోజకవర్గ సీపీఐ శ్రేణులకు దశ, దిశ నిర్దేశం చేయనున్నారు అని ఎల్కతుర్తి మండలం సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి రాములు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన

**బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా. బోగ శ్రావణి**



**జగిత్యాల నవంబర్ 02 (ప్రజామంటలు):** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం జగిత్యాల రూరల్ మండలం సంగంపల్లి గ్రామం, సోమనపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన జగిత్యాల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల రూరల్ మండల్ అధ్యక్షులు నలువాల తిరుపతి, జిల్లా కార్యదర్శి బొడ్డు గంగారం, జిల్లా కోశాధికారి దశరథ్ రెడ్డి,జిల్లా కార్యదర్శి ఈట్నేని రమేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజాం, జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పత్తి రామేశ్వరి, బూత్ అధ్యక్షుడు అంకతి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు అంజిరెడ్డి, పూదరి గోపి, మహేష్, శివ, క్రాంతి మహిళలు యువకులు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట నవంబర్ 02 (ప్రజామంటలు):** గురువారం జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఐ. రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ జన్మదిన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు మొలగూరి సదయ్య వీరి ఆధ్వర్యంలో స్పందన స్వచ్ఛంద సేవ సంస్థ అనాధ పిల్లలకు ఎర్రబెల్లి నాగేశ్వరరావు కూరగాయలు, పండ్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాచపల్లి రమేష్, జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసాల సుధీర్ మండల ప్రధాన కార్యదర్శి నాగమల్లి అశోక్, మండల మండల ఉపాధ్యక్షులు చంద్రమౌళి గౌడ్, నాగండ్ల నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కార్వేక సభ్యులు రాములు, బిక్షపతి, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు కొమురయ్య పాల్గొన్నారు.

# నవంబర్ 4న చలో కరీంనగర్..



**ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి**

**జమ్మికుంట నవంబర్ 02 (ప్రజామంటలు):** జమ్మికుంట మండలంలోని పత్రిక సమావేశంలో రాచపల్లి సాగర్ మాట్లాడుతూ నవంబర్ 4న కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో జరిగే తెలంగాణ ప్రజాగర్జన బహిరంగ సభకు లక్షలాధిగా తరలి వచ్చి విజయవంతం చెయ్యాలని కోరారు. అదేవిధంగా కేంద్రంలో ఉన్న అధికార బీజేపీ ప్రభుత్వం ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా పై తీవ్రంగా మండిపడ్డారు. ఈ దేశ సంపదను అమిత్ షా బినామీ అయినటువంటి గౌతమ్ అధానికి కట్టబెడుతూన్నారు. 33 శాతం మహిళలు రిజర్వేషన్లు ప్రకటించన నరేంద్ర మోడీ కులాల వారిగా వాళ్ళ వాటాను తేల్చాలని హెచ్చరించారు. ఈ దేశంలో దళితులకు రక్షణ లేకుండా పోయింది. బీజేపీ ని ఆరెస్సెస్ ని దేశం నుండి తరిమికొట్టాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి వేణు, జిల్లా కార్యదర్శి సలీగంటి సతీష్, జమ్మికుంట టౌన్ అధ్యక్షుడు వడ్లురీ అరుణ్, మండల నాయకులు మొలగురి రాజేందర్, శనిగరం తరుణ్ కుమార్, రాచపల్లి వంశీ, రాచపల్లి రజనీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**బీఆర్ఎస్ పార్టీలో నాగులపేట గ్రామస్తుల చేరిక**



**కోరుట్ల రూరల్ నవంబర్ 02 (ప్రజామంటలు):** కెసిఆర్ నాయకత్వం లోని బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి గ్రామ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కోరుట్ల మండలం నాగుల పేట గ్రామస్తులు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని అలాగే ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు కూడా నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపించాడని అభివృద్ధి ఎక్కడో మేము అక్కడే అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టీ రెడ్డి నారాయణ రెడ్డి, లక్ష్మా రెడ్డి, గంగాధర్, ప్రభాకర్, శ్రీనివాస్, సంజీవ్, రామకృష్ణ, లక్ష్మణ్, శ్రీనివాస్, అశోక్, ఉప్పర పెల్లి నాగరాజు, సుధాకర్ మరియు గంగారెడ్డి మల్లేశం, రవి నాగరాజు తదితరులు ఉన్నారు.

**మండల కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా**

## మ్యాకమల్ల అశోక్ నియామకం



**జమ్మికుంట నవంబర్ 02 (ప్రజామంటలు):** జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యం లో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రధానకార్యదర్శిగా మడిపల్లి గ్రామానికి చెందిన సినీయర్ నాయకుడు మ్యాకమల్ల అశోక్ ను నియమిస్తూ గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొలుగూరి సదయ్య మరియు జమ్మికుంట మండలం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా**

## ఇనుముల అనిల్ మాదిగ నియామకం



**జనగామ నవంబర్ 02 (ప్రజామంటలు):** ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా జనగామ జిల్లా కేంద్రానికి చెందిన ఇనుముల అనిల్ మాదిగను నియమిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మందకృష్ణ మాదిగ సారథ్యంలో గతకొంత కాలంగా తమ జ్ఞానాన్ని టెక్నాలజీలో మండించి అద్భుతమైన వీడియోలు, ఫోటోలు, కాన్సెప్ట్ ద్వారా తయారు చేసి సామాజిక మాధ్యమాల ద్వారా ఉద్యమ భావజాలాన్ని ప్రజలకు చేర్చడంలో క్రియాశీలక పాత్ర పోషించిన తనను, తాను అందించిన కృషిని గుర్తించి సోషల్ మీడియా విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో జనగామ జిల్లాలో గత ఏడు సంవత్సరాలుగా క్రియాశీలకంగా పనిచేస్తూ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎం ఎస్ ఎఫ్ లో విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ పలు కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ కళాశాల కమిటీ నాయకుడిగా, టౌన్ అధ్యక్షుడిగా, పలు మండలాలకు ఇన్చార్జిగా, నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేసి ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కమిటీకి ప్రమోట్ జిల్లా కోకన్వీనర్ గా, ఇటీవలే జిల్లా ఉపాధ్యక్షుడిగా నిబద్ధత, నిజాయితీ, అంకితభావం, క్రమశిక్షణతో ఉద్యమ కార్యాచరణ అమలు కోసం శ్రమించాడని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా ఎమ్మార్పీఎస్ ఉద్యమ భావజాలాన్ని ఈ తరానికి చేర్చి ఉద్యమ విస్తరణకు బలోపేతానికి తనదైన శైలిలో మరింత రెట్టింపు స్థాయిలో సేవలందించాలని కోరారు. ఈ సందర్భంగా ఇనుముల అనిల్ మాదిగ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మహా జననేత మందకృష్ణ మాదిగ, అలాగే నన్ను అన్ని విధాలుగా ప్రోత్సహించిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డా. మున్నంగి నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగకు అలాగే సోషల్ మీడియా కమిటీ సభ్యులందరికీ అదే విధంగా ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జనగామ జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

prajamantalau daily pages (03-10)_times of varha main (13-2).qxd 11/3/2023 1:32 AM Page 5



# నిబంధనల మేరకు అధికారులు పనిచేయాలి

### రేపటి నుంచి మూడు రోజులపాటు ఎన్నికల వ్యవపరిశీలకుల పర్యటన

### కౌంటింగ్ నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా





**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 02 (ప్రజామంటలు):** జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికలు కమిషన్ నిబంధనలు అధికారులు తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఆయన ఎన్నికల నిర్వహణపై సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల విధులను ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా నిర్వహించాలని, ప్రస్తుత సమయంలో ఎవరికి సెలవులు మంజూరు చేయడం కుదరదని, ఎట్టి పరిస్థితులలో రిలాక్సేషన్ లభించదన్నారు. 1950 కాల్ సెంటర్, సి- విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయి అధికారులకు తెలియజేస్తూ అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచిం చారు. రేపటి నుంచి మూడు రోజుల పాటు ఎన్నికల పరిశీలకులు కౌశిక్ రాయ్ భూపాలపల్లి అసెంబ్లీ నియో జకవర్గం పరిధిలో పర్యటిస్తారని, ఎన్ని కల పరిశీలకుల పర్యటన నేపథ్యంలో ఖర్చులు రిజిస్టర్లు, నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల వ్యయ పరిశీల కుల పర్యటన జిల్లాలో 3 సార్లు ఉంటుందని, నవంబర్ 3 నుంచి నవంబర్ 5 వరకు మొదటిసారి, నవంబర్ 9 నుంచి నవంబర్ 30 మధ్యలో రెండోసారి, డిసెంబర్ 2 నుంచి డిసెంబర్ 5 మధ్యలో మూడోసారి ఎన్నికల పరిశీలకుల పర్యటన ఉంటుందని దా నికి అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా లోని నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డును ముద్రింపజేసి వాటిని పంపిణీ చేసే విధంగా అవసరమైన చ ర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన క్షేత్ర స్థాయిలో విచారణ పూర్తి చేసి పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అందుబాటులో ఉన్న ఈవీఎం యంత్రాలు బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు వివరాలు తెలుసుకున్న కలెక్టర్ సెక్టార్ అధికారులకు నవంబర్ 20 నుంచి అవసరమైన వా హనాలు ఏర్పాటు చేయాలని, ఈవీఎం యం0త్రాల కమిషనింగ్, పోలింగ్ మెటీ రియల్ లను సిద్ధం చేసుకోవాలని, బ్యాటరీలు జాగ్రత్తగా నిలువ చేసి ఉంచాలని తేమ ప్రాంతంలో ఉంచకుండా చూడాలని అన్నారు. రికార్డింగ్ అధికారులు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు శిక్షణకు హాజరు కాని సిబ్బంది వివరాలు అందించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కౌంటింగ్ నిర్వహణకు అవసరమైన ప్రణాళికలు రూపొందిం చుకోవాలని కలెక్టర్ తెలిపారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు రెవెన్యూ డివిజన్ అధికారి రమాదేవి, ఎన్నికల నోడల్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

### రిజిస్ట్రేషన్ చేస్తామని హామీ ఇచ్చి మరిచిన నాయకులు

### కపూర్ నాయక్ తండవాసులు



**హుస్నాబాద్ నవంబర్ 02 (ప్రజామంటలు):** రానున్న అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం. మా భూములకు రిజిస్ట్రేషన్ చేసిన తర్వాతనే ఓటు వేస్తాం కపూర్ నాయక్ తండ ప్రజలు డిమాండ్ అక్కన్నపేట మండలంలోని కపూర్ నాయక్ తండ గ్రామపంచాయతీకి చెందిన భూములు మా తాత మా తాతలు నుండి సాగు చేసుకుని జీవిస్తున్నామని మా భూములు రిజిస్ట్రేషన్ చేయాలని గత పార్లమెంటు ఎన్నికలను బహిష్కరించి నామ్ అప్పుడు అధికారులు ప్రజా ప్రతినిధులు వచ్చి మీ భూములు త్వరలోనే రిజిస్ట్రేషన్ చేస్తామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకున్నారని కానీనేటి వరకు అమలు చేయలేదని చాలాసార్లు ప్రజాప్రతినిధుల చుట్టూ అధికారుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయామని ఇంకా మాకు ఓపిక లేదని స్పష్టం చేశారు. నందారం గ్రామ రెవెన్యూ పరిధిలో భూములు తప్పుగా సీలింగ్ భూమిగా నమోదు అయిందని ధరణి వచ్చినప్పటినుండి మా భూములు విరాసత్ కూడా కావడంలేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు మా భూములు రిజిస్ట్రేషన్ చేయాలని మా భూములు రిజిస్ట్రేషన్ చేస్తేనే మేము ఓటు హక్కును వినియోగించుకుంటామని లేని పక్షంలో మేము ఎన్నికలను బహిష్కరిస్తామని ముకుమ్మడిగా పిలుపునిచ్చారు. శుక్రవారం మరోసారి సమావేశం ఏర్పాటు చేసుకొని కార్యాచరణ రూపొందించుకొని ఆందోళన బాట పడతామన్నారు.

## అన్నారం, సరస్వతి బ్యారేజ్ గేట్ల కింది భాగంలో బుంగ



**మహాదేవపూర్ నవంబర్ 02 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగడం సంఘటన మరువకముందే అన్నారం గ్రామ సమీపంలో ఉన్న సరస్వతి బ్యారేజ్ 38.40 గేట్ల మధ్య కింది భాగంలో బుంగ ఏర్పడింది. రెండు రోజుల క్రితం బ్యారేజ్ దిగువ భాగంలో నీరు ఉబికి వస్తున్న విషయాన్ని గమనించిన సైట్ ఇన్చార్జీలు ఇంజనీర్లకు సమాచారం ఇచ్చినట్టు సమాచారం ఈ విషయం బయటకు పొక్కకుండా ఉండేందుకు అధికారులు జాగ్రత్త పడుతున్నారు విషయం బయటికి తెలవడంతో రెండు రోజుల నుండి స్థానిక కూలీలచే నాటు పడవల్లో ఇసుక బస్తాలు మెటలు రాళ్లు నింపి నీరు ఉబికి వస్తున్న ప్రాంతంలో ప్రత్యామ్నాయంగా వేస్తున్నారు సరస్వతి బ్యారేజ్ నీటి సామర్థ్యం 10.8.7 టీఎంసీలు ప్రస్తుతం బ్యారేజీలో 5.71 టీఎంసీలు నిలువ ఉంది నీరు నిల్వ ఉండటం ప్రాజెక్టుకు ప్రమాదంగా మారడంతో ఒక గేటు ఎత్తి 2.357 క్యూసెక్కుల నీరు దిగువకు వదులుతున్నారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి

### ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు



**కోరుట్ల నవంబర్ 02 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలోని రెండవ వార్డులో ఈరోజు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి నరసింగ రావు ను ఎమ్మెల్యేగా గెలిపించాలని చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జువ్వాడి నరసింగరావును కోరుట్ల ఎమ్మెల్యేగా గెలిపిస్తే కోరుట్ల పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు హయాంలో జరిగిన అభివృద్ధిని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీము కార్డులు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ ప్రచారంలో రెండో వార్డ్ ఇంచార్జ్ ముస్బిత్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు ఎంఏ నయిం, కార్యదర్శి మేకల నరసయ్య, నసీర్, అయూబ్, కబీర్, అమన్, అతిక్, వాజిద్, శారు, బారి, ఫాజిల్, రేయాన్ తదితరులు ఉన్నారు.

## జగిత్యాల పట్టణ బిఅర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

### ఎమ్మెల్యే పై రాసిన 'జయభేరి' పుస్తక ఆవిష్కరణ



**జగిత్యాల నవంబర్ 02 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ పద్మనాయక కళ్యాణ మంటపంలో జగిత్యాల పట్టణ బిఅర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేసిన జగిత్యాల ఎన్నికల ఇంచార్జి, ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్, మాజీ మంత్రి ఎన్నికల ఇంచార్జి రాజేశం గౌడ్, లైబ్రరీ ఛైర్మెన్ డా. చంద్రశేఖర్ గౌడ్. కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణానికి చెందిన ధ్యావరశెట్టి జనార్దన్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై రాసిన జగిత్యాల జయభేరి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్,మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, ఆర్టిఏ జిల్లా మెంబర్ సుధాకర్ రావు, సీనియర్ నాయకులు సంజీవ రావు, సతీష్ రాజ్, వాసాల వెంకన్న, ఏఎంసి మాజీ ఛైర్మెన్ శీలం ప్రియాంక ప్రవీణ్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉప అధ్యక్షులు ఓల్లెం మల్లేశం, దుమాల రాజ కుమార్, తాజ్, కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, బిఅర్ఎస్ పట్టణ విభాగం, అనుబంధ విభాగాల కార్యవర్గ సభ్యులు, వార్డు నాయకులు, భూత్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ సర్పంచ్

### బీఆర్ఎస్ లో చేరుతున్న దుద్దిళ్ల అనుచరులు



**భూపాలపల్లి ప్రతినిది నవంబర్ 02 (ప్రజామంటలు):** మంథని నియోజకవర్గం కాటారం మండలం ధన్వాడ గ్రామ సర్పంచ్ నరేష్ గురువారం కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్ లోకి చేరారు. ఆయనకు మంథని బిఅరెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు, భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ జక్కు శ్రీహర్షిని లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో కాంగ్రె స్ పార్టీకి చెందిన సర్పంచ్, మాజీ సర్పంచ్‌తో పాటు పలువురు ప్రజా ప్రతి నిదులు బీఆర్ఎస్ గూటికి చేరుతు న్నారు. కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న ధన్వాడ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తోబర్ల వెంకటరమణ కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ లో చేరగా తాజాగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ధన్వాడ సర్పంచ్ జంగిలి నరేష్ బీఆర్ఎస్ పార్టీలో చేరడం బీఆర్ఎస్ కు అనుకూలించే అంశమే.

## తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక నగర నూతన కమిటీ నియామకం



**చిగురుమామిడి నవంబర్ 02 (ప్రజామంటలు):** తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా కమిటీ అత్యవసర సమావేశం నాయీబ్రాహ్మణ విద్యార్థి వసతి గృహంలో జరిగింది. ఇట్టి సమావేషానికి జిల్లా అధ్యక్షులు జంపాల నర్సయ్య ఆధ్యక్షత వహించగా ముఖ్య అతిథిలుగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర గుంజపడుగు హరిప్రసాద్, ఉపాధ్యక్షులు అవుదుర్తి విజయకుమార్ ప్రధాన కార్యదర్శి సింగిరాల వెంకటస్వామి, రాష్ట్ర ముఖ్య సలహాదారు శ్రీరాములు బాలసురేందర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గర్శకుర్తి శంకర్ ఆద్వర్యంలో కరీంనగర్ నగర నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నగర అధ్యక్షులుగా గడ్డం వీరేందర్, నగర ప్రదాన కార్యదర్శిగా శ్రీరాముల రమేష్, ఉపాధ్యక్షుడిగా నడిగొట్టు భిక్షపతి, నగర సహాయ కారదర్శిగా నారయణదాస్ శివ నగర కార్యదర్శులుగా గడ్డం పవన్, మిడిదొడ్డ రవి లను నియమిచాడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ సురేష్, మిడిదొడ్డి కుమార్, బొనకుర్తి శ్రీనివాస్ తదితరాలు పాల్గొన్నారు.

## బాలవికాస సంస్థలో భాగస్వామ్యం అవ్వండి, అనాధలను ఆదుకోండి.

### టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభు



**జమ్మికుంట నవంబర్ 02 (ప్రజామంటలు):** ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్నట్లుగా బాల వికాస సంస్థ ద్వారా 2012 నుండి నేటి వరకు జమ్మికుంట సెంటర్ మేనేజర్ గా పని చేస్తున్న పబ్బు సులోచన ఎందరో అనాధ వృద్ధులను, అనాధ పిల్లలను వితంతులను ఆదుకోవడం చూసిన స్థానిక ప్రముఖ ఆర్టిస్ట్, నంది అవార్డు గ్రహీత, డటిజిపి రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) చెలించి పోయి తన వంతుగా గతంలో 5 వేల రూపా యలు బాలవికాస సంస్థకు ఆర్థిక సహాయంగా చేసి, నేడు కూడా ఆ సంస్థకు మూడు వేల రూపాయలను నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ ప్రభు మాట్లా డుతూ డబ్బు సంపద ఉండగానే సరిపోదు సేవ చేసి గుణము ఉంటూ, మనసున్న మహా రాజులు ముందుకొచ్చి ఇలాంటి స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేసేవారిని ఆర్థికంగా ఆదుకంటే మరింతగా పనిచేస్తారని విజ్ఞప్తి చేశారు. గత కొంతకాలంగా సులోచన బాలవికాస స్వచ్ఛంద సంస్థ ద్వారా జమ్మికుంట మరియు జమ్మికుంట పరిసర ప్రాంతాలలో ఉంటున్నటువంటి సామాజికంగా, కుటుంబానికి దూరంగా ఉంటున్న అనాధ వృద్ధులను, వితంతులను అనాధ పిల్లలకు అక్కున చేర్చుకొని ఎనద్రినో ప్రయోజకులను చేసిన ఘనత బాల వికాస సంస్థ, ఇలాంటి సంస్థ ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్న పబ్బు సులోచన ను అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలలో భాగ స్వామ్యం అవుతూ మరింత ఆర్థికంగా సహాయాన్ని అందిస్తానని టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు, నంది అవార్డు గ్రహీత, అంబాల ప్రభాకర్ ప్రభు హామీ ఇచ్చారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పోషణ ఆరోగ్య దినోత్సవం..



**గొల్లపల్లి నవంబర్ 02 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోని గొల్లపల్లి సెక్టారు లో ఎన్‌హెచ్‌డి 1 న్యూట్రిషన్ హెల్త్ డే సూపర్వైజర్ ఆధ్వర్యంలో గొల్లపల్లి అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించడం జరిగినది దీనిలో భాగంగా పిల్లల యొక్క బరువులు ఎత్తు )జబ్బ చుట్టుకొలత మరియు గర్భిణీ స్త్రీల యొక్క బరువులు ఎత్తులు తీసి తల్లులకు గ్రోత్ కార్డ్స్ ద్వారా పిల్లల యొక్క పెరుగుదల పర్యవేక్షణ గూర్చిఅవగాహన కలిగించి శ్యామ్, మామ్, తీవ్ర లోపు పోషణపిల్లల గురించి తల్లులకు అవగాహన కలిగించారు. ఆరు నెలలు దాటిన పిల్లవాడికి అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రసన్న కార్యక్రమము నిర్వహించడం జరిగినది ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు బాలామృతం ఎగ్స్ టి హెచ్ ఆర్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ మమత అంగన్వాడీ టీచర్స్ అనంతలక్ష్మి, ఉమ గర్భవతులు, బాలింతలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ముదిరాజ్ లకు టిక్కెట్లిచ్చిన బీజేపీ 'బేష్'

### పొట్లకాయల వెంకటేశ్వర్లు



**సికింద్రాబాద్ నవంబర్ 02 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలోని ముదిరాజ్ లకు తగిన గుర్తింపును ఇస్తూ, పలు అసెంబ్లీ టిక్కెట్లను కేటాయించడం పట్ల ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, బీసీ సమైఖ్య హైదరాబాద్ జిల్లా ప్రెసిడెంట్ పొట్లకాయల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇన్నాళ్ళు రాజకీయంగా, ఆర్థిక, రంగాల్లో వెనకబడిన ముదిరాజ్ లకు ఇప్పటికైన సరైన గుర్తింపును ఇచ్చిన బీజేపీ రాష్ట్ర అద్యక్షలు జి.కిషన్ రెడ్డి, ఎలక్షన్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్‌లకు సరైన గుర్తింపును ఇచ్చిన బీజేపీని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని ముదిరాజ్‌లు అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



జగిత్యాల జిల్లా కేంద్రంలో బూత్ లెవెల్ అధికారి యతీశ్వరి ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే 100% ఓటింగ్ కోసమై ప్రజలకు అవగాహన కార్యక్రమం 159,160 పోలింగ్ బూత్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎల్ఓ యతీశ్వరి మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను వివరించారు. సాంస్కృతిక కళాకారులు తమ బృందం ద్వారా పాటలతో ఓటు విలువ ప్రాధాన్యతను తెలియజేశారు.



బీహార్ రాజధాని పాట్నాలో జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మహాసభల బహిరంగ సభలో పాల్గొన్న జనగామ జిల్లా కార్యదర్శి మంగళంపల్లి జనార్ధన్.

prajamantalu daily pages (03-10)_times of vartha main (13-21).qxd 11/3/2023 1:32 AM Page 6



# నేటి నుండి నామినేషన్ల స్వీకరణ

## ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం



**జనగామ నవంబర్ 02 (ప్రజామంటలు):** శాసనసభ ఎన్నికలు- 2023, నేపథ్యంలో శుక్రవారం నుండి ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరణ కార్యక్రమానికి రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, "జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, ఆదేశించారు. గురువారం, డిసిపి సీతారామ్, తో కలిసి ఆయన జనగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జనగామ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను, నామినేషన్ ఫారాలు, అభ్యర్థులు తప్పనిసరిగా సమర్పించాల్సిన ధ్రువపత్రాలు, ఎన్నికల నిబంధనల ప్రకారం రిటర్నింగ్ అధికారి పాటించవలసిన నియమ, నిబంధనలు, హెల్ప్ డెస్క్, ఆన్లైన్ నామినేషన్ల స్వీకరణ వివరాలు, తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ వివిధ అంశాలపై వారికి సూచనలు, సలహాలు ఇచ్చారు. నామినేషన్ల పై నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి అన్ని విషయాలను వివరించింది, లేనిది అడిగి తెలుసుకున్నారు. అంతేకాక నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థులు,ప్రతిపాదకులు, ఇతరుల కోసం సౌకర్యాలు,తాగునీరు, కుర్చీలు,టెంట్ ఇతర ఏర్పాట్లను చేయాలని ,ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్లను స్వీకరించాలని ,అభ్యర్థులు నామినేషన్ల సమర్పించే సమయంలో వారికి ఏదైనా సందేహాలు తలెత్తితే వాటిని నివృత్తి చేయడంతో పాటు, ఎలాంటి పొరపాట్లు లేకుండా నామినేషన్లు సమర్పించే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఆర్ఓ గదితో పాటు, హెల్ప్ డెస్క్, సమావేశం గది ,సహాయ ఎక్స్పెండించర్ అబ్జర్వర్ గదిని, రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయన వెంట జనగామ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ తో పాటు, ఎన్నికల నోడల్ ఆఫీసర్స్ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇస్మాయిల్, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీఏవో వినోద్ కుమార్, తహసిల్దార్, మహిపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# అల్లిపూర్ గ్రామ శివారులో వాహనాలు తనిఖీలో గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరి అరెస్టు



**జగిత్యాల నవంబర్ 02 (ప్రజామంటలు):** జిల్లాలో గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామ శివారులో గల కాలువ వద్ద ఎస్సై అజయ్ మంగళవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుబడ్డారు. రాయికల్ మండలం వడ్డేలింగాపూర్ గ్రామానికి చెందిన బొడాసు సతీష్ కుమార్, జగిత్యాల పట్టణం ఆర్ ఎన్ టి నగర్ కి చెందిన బెక్కం రేవంత్ ఏ బిట్టు లను పట్టుకుని వారి వద్ద నుండి సుమారు రూ. 39,000 విలువ గల 1.56 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని, వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు, బైక్ ను స్వాదీనం చేసుకున్నారు. జగిత్యాల రూరల్ సీఐ ఆరిఫ్ ఆలీ ఖాన్ వారిని రిమాండ్ కి తరలించారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న కానిస్టేబుల్స్ ప్రశాంత్, అశోక్, రామక్రిష్ణ లను సీ.ఐ. అభినందించారు.

# బండరాయి దొర్లడంతో తీవ్ర గాయాలు

## మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డికి తీవ్ర గాయాలు



**భీమదేవరపల్లి నవంబర్ 02 (ప్రజామంటలు) :** వ్యవసాయ భూమి వద్ద జెసిబితో త్రోవ పనులు చేయిస్తుండగా ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ లో చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డి బుచ్చిరెడ్డి తన వ్యవసాయ పనులు భూమి వద్ద దారి పనులు జెసిబితో చేయిస్తుండగా పెద్ద బండరాయి దొర్లి కాళ్ళ మీద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే మెరుగైన చికిత్స కోసం వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఈవీఎంల గోడౌన్‌ను నెలవారి సాధారణ తనిఖీ



**జనగామ నవంబర్ 02 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) గోడౌన్ ను నెలవారి సాధారణ తనిఖీల్లో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, జనగామ రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ, లతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతినెల సాధారణ తనిఖీల్లో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేయడం జరిగిందన్నారు. గోడౌన్ ప్రాంగణంలో సీసీటీవీ కెమెరాల పనితీరు ఫైర్, విద్యుత్, తదితర సౌకర్యాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట ఎన్నికల విభాగం తాసిల్దార్ శ్రీనివాస్ కలెక్టరేట్ ఏవో రవీందర్, జనగామ తాహసిల్దార్ మహిపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఔషధ మొక్కలతో అనేక వ్యాధులు నయం

## అవగాహన సదస్సులో డాక్టర్ వర్ధిని



**సికింద్రాబాద్ నవంబర్ 02 ( ప్రజామంటలు):** ప్రకృతి సహజంగా లభించే పలు ఔషధ మొక్కలతో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చని బీఏఎంఎస్ డాక్టర్ వర్ధిని అన్నారు. అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం (నవంబర్ 10) ను పురస్కరించుకొని సీతాఫల్మండి లోని ఆర్య సమాజ్ వైధిక విద్యాలయ హైస్కూల్లో ఆయుర్వేదం అవశ్యకతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిత్యం మనం చూసే పలు మొక్కలు, వాటితో కలుగు ఆరోగ్య లాభాల గురించి డాక్టర్ వర్ధిని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ పద్మిని, ఆర్య సమాజ్ సభ్యులు ప్రమోద్, జయరాజ్ ఆర్య, టీచర్లు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

## మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పి చైర్మన్ జక్కు శ్రీహర్షిని



**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 02 (ప్రజామంటలు):** ఎన్నికల ప్రచారంలో బాగంగా ఈ నెల 7న మంథనిలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజా ఆశీ ర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌లు పిలుపునిచ్చారు. మంథనిలో నిర్వహిం చే సీఎం ప్రజా ఆశీర్వాద సభ స్థలాన్ని ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.... మేము మా కుటుంబం, బీఆర్ఎస్ పార్టీ అనే నినాదంతో నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరు సీఎం సభకు తరలిరావాలన్నారు. బీసీ బిడ్డగా నియోజకవర్గ ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసే విధంగా బారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేవలం ఓట్ల కోసం మాత్రమే ప్రజల వద్ద కు వస్తాడని, ప్రజల శ్రేయస్సు కోసం ఏనాడు ఆలోచన చేయలేదనే విషయాన్ని చాటి చెప్పాలన్నారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్, ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థులు

## అభినందించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్



**కథలాపూర్ నవంబర్ 02 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని టీఎస్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నరేష్ మాట్లాడుతూ.... పిల్లల చదువుతో పాటు పాటలలో కూడా ప్రతిభకు ప్రతి సంవత్సరం మండల స్థాయి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా పిల్లలు ఆటలలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయిలో నిలుస్తున్నారని పిల్లల్లో పాటలను చురుగ్గా ఆడినట్లు అయితే ఫిజికల్ గా ఆరోగ్యవంతంగా ఉండి చదువులపై ఇంట్రెస్ట్ చూపిస్తారని అన్నారు. 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి ఖో-ఖో, వాలీబాల్ పోటీలో పాల్గొన్న టీఎస్ మోడల్ స్కూల్ మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు నూతన్ కుమార్ (ఖో-ఖో), ఉదయ్ కిరణ్ (వాలీబాల్) ను రాష్ట్రస్థాయి పోటీలో ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ టీ. నరేష్, పిఈటి రవీందర్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# కరాటే శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి : హైస్కూల్ హెచ్.ఎం. రాజన్న



**ఇబ్రహీంపట్నం నవంబర్ 02 ( ప్రజామంటలు):** కరాటే శిక్షణ తరగతులను ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం నవంబర్ 1 నుండి జనవరి 31 వరకు అందించే మూడు నెలల కరాటే శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హైస్కూల్ హెచ్ఎం రాజన్న సూచించారు. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో హైస్కూల్ హెచ్ఎం రాజన్న కరాటే శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ మేరకు మూడు నెలల పాటు అందించే కరాటే శిక్షణను కరాటే మాస్టర్ పసునూరి అవినాష్ విద్యార్థులకు ఇవ్వనున్నారని హెచ్ఎం రాజన్న తెలిపారు. హెచ్ఎం రాజన్న మాట్లాడుతూ.... విద్యార్థులకు కరాటే ఆత్మ రక్షణకే కాకుండా శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంచుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే కరాటే శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో కేంద్ర సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్



**ఎల్కతుర్తి నవంబర్ 02 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో గురువారం కేంద్రసాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలు శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు భరోసా కల్పిస్తూ మండల పురవీధుల గుండా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్థానిక పోలీస్ అధికారులు కేంద్ర సాయుధ బలగాలతో పాటు పాల్గొన్నారు.

# జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు



**జగిత్యాల నవంబర్ 02 (ప్రజామంటలు):** రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా జగిత్యాల జిల్లాకు కేటాయించబడిన ఎన్నికల వ్యయ పరిశీలకులు సంతోష్ కుమార్, ఐఆర్ఎస్ జిల్లా కేంద్రానికి గురువారం సాయంత్రం చేరుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా , అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, ఆర్డీఓ నరసింహ మూర్తి లు పరిశీలకులకు మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు శ్రీధర్, నరేష్, సుజాత, ఎన్. భీమ్ కుమార్, తదితరులు ఉన్నారు.

# అంబట్ పల్లిలో మహిళా సదస్సులో పాల్గొన్న ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ



**మహాదేవపూర్ నవంబర్ 02 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబట్ పల్లిలో ఏర్పాటుచేసిన మహిళ సాధికారత సదస్సులో పాల్గొన్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ సందర్భంగా మాట్లాడుతూ... మనందరికీ తెలుసు ఇక్కడ ఎన్నికలు జరుగుతున్నాయి ఈ ఎన్నికలు దొరల తెలంగాణకు.. ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతున్న యుద్ధం అని అన్నారు తెలంగాణ ప్రజలకు సంబంధించిన సంపద లక్ష కోట్ల రూపాయలు దోపిడి జరిగింది. ఇక్కడ ఎవ్వరికి కూడా లాభం జరగలేదు ఒక్కరికి కూడా జరగలేదు అందుకోసమే నేను వచ్చి స్వయంగా నా కన్నులతో చూడదలచుకున్నానని అన్నారు ఇక్కడ కాంగ్రెస్ సోదరులు సోదరీమణులు బోర్డులు పట్టుకొని ఉండటం చూశాను కాళేశ్వరం ప్రాజెక్ట్ బిఆర్ఎస్ పార్టీకి వారి కుటుంబానికి ఏటీఎంగా మారిందని ప్రతి మహిళ కుటుంబం 31 500 రూపాయలు రాబోయే కాలంలో అనేక సంవత్సరాలు ఇతర రూపాల్లో చెల్లించవలసి ఉంటుంది. అన్నారు రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏమి చేస్తాం అని చెప్పడానికి వచ్చాను. తెలంగాణకు సంబంధించి భవిష్యత్తును యువతకు సంబంధించి మార్గదర్శకులు ముఖ్యమంత్రి రాష్ట్ర సంపదను ఈ విధంగా దోచుకుంటున్నారో దాంట్లో ప్రధానంగా బాధితులు ఎవ్వరంటే ఈ రాష్ట్రానికి సంబంధించిన మహిళ సోదరీమణులు ఈరోజు ముఖ్యమంత్రి ఎన్ని డబ్బులు దోపిడి చేసిండో ప్రజలకు సంబంధించిన సంపద మీ ఇంటికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాగానే మీ బ్యాంకు అకౌంట్లో వేయడానికి నిర్ణయం చేశాం అని అన్నారు. మొదటి దాంట్లో ప్రధానంగా మహాలక్ష్మి పథకం లో భాగంగా ప్రతినెల మొదటి తారీకు నాడు 2500 రూపాయలు మీ బ్యాంకు ఎకౌంట్లో వేయడం జరుగుతుందని అన్నారు, ఈరోజు కేసీఆర్ ప్రభుత్వంలో గ్యాస్ సిలిండర్ ధర 1200 రూపాయలు వెచ్చించి కొంటున్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను మీకు ఇచ్చే కార్యక్రమం చేయబోతున్నాం. అన్నారు అక్కడ 500 రూపాయలు మీకు ఆదా అవుతుంది, ఈరోజు ఆర్టీసీ బస్సులో తిరుగుతే డబ్బులు చెల్లించి టికెట్ కొని పోవాల్సిన అవసరం ఉంది. ప్రతినెల 500 నుంచి 1000 వరకు మీకు ఖర్చు అవుతుంది, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యావత్ తెలంగాణకు సంబంధించిన అక్కలు చెల్లెళ్లు అమ్మలు అందరూ ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా రాష్ట్రం ఎక్కడికైనా తిరగవచ్చును. ఒక్క రూపాయి కూడా చెల్లించవలసిన అవసరం లేదని పూర్తిగా ఉచితం అన్నారు. 2500 రూపాయలు మహాలక్ష్మి పథకం కింద మీకు ప్రతి నెల వస్తుంది 500 రూపాయలు గ్యాస్ సిలిండర్ ద్వారా ఆదా అవుతుంది. 1000 రూపాయలు ప్రయాణ ఖర్చులు ఆదా అవుతుంది 4000 రూపాయలు ప్రతి మహిళకు ఆదా అవుతుంది ఇది అంటారు ప్రజలకు సంబంధించిన ప్రభుత్వమని సదస్సుకు వచ్చిన మహిళలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎలక్షన్లు జరగబోతున్న సందర్భంగా ఈరోజు పోటీ బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీకి మధ్యలో ఉంది ఎంఐఎం బిజెపి పార్టీ బిఆర్ఎస్ కి సపోర్ట్ చేస్తున్నాయి. అందుకోసమే మేము కోరుతా ఉన్నాం. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి పూర్తిస్థాయిలో మద్దతులిచ్చి ఈ బిఆర్ఎస్ పార్టీని గద్దె దింపాలని మీ అందరినీ కోరుతా ఉన్న అని సభ ముగించారు. అనంతరం మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన పిల్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి సీఎల్పీ నేత బట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్ బాబు పాల్గొన్నారు.



అసెంబ్లీ ఎన్నికలలో విధుల నిర్వహణ కొరకు ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన గైడెన్స్ ప్రకారం ఉపాధ్యాయులలో ఉన్న లాక్టింగ్ మదర్స్, మెటర్నిటీ లీవ్ లో ఉన్నవారికి, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి, అంగవైకల్యం ఉన్న వారికి విధుల నిర్వహణలో మినహాయింపు నివ్వాలని జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివలింగయ్యకు ప్రాతినిధ్యం చేస్తున్న టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రావు, ఆకుల శ్రీనివాస రావు, జిల్లా కార్యదర్శి కృష్ణ.

prajamantalu daily pages (03-10)_times of varha main (13-2).qxd 11/3/2023 1:32 AM Page 7



## ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్ సందర్భంగా

# హుస్నాబాద్ ఐఓసీ బిల్డింగు సందర్శించిన ఎసిపి సతీష్



**హుస్నాబాద్ నవంబర్ 02 (ప్రజామంటలు):** ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా హుస్నాబాద్ ఐఓసీ బిల్డింగును సందర్శించిన హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులు ఈ సందర్భంగా ఐఒసి బిల్డింగ్ చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించి అభ్యర్థి నామినేషన్ సందర్భంగా రేపు 3 తారీకు నుండి 10 తారీకు వరకు ఐఒసి బిల్డింగ్ ఆవరణ 100 మీటర్ల వరకు 144 సెక్షన్ విధించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థి మరో నలుగురు మొత్తం ఐదుగురు మాత్రమే నామినేషన్ వేయడానికి ఐఓసీ బిల్డింగ్ లకు రావాలని సూచించారు. ప్రజలు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటించాలని సూచించారు. నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ కిరణ్, ఎస్ఐ మహేష్, రెవిన్యూ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి



**జనగామ నవంబర్ 02 (ప్రజామంటలు):** భారత రాజ్యాంగ స్థానంలో మను అధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బిజెపిని తిరిగి అధికారంలో రాకుండా ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. గురువారం జనగామ జిల్లా స్థాయి దళిత సమ్మిట్ సదస్సు నెల్లుట్ల కాచం కృష్ణమూర్తి నగర్ లో కేవీపీఎస్, తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు తూటి దేవదానం అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ.... అట్టడుగు వర్గాలైన దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాలు సమాజిక సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించి డిసెంబర్ 4న చలో ఢిల్లీ కి తరలి రావాలని పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద పెద్ద ఎత్తున దాడులు దౌర్జన్యాలు పెరిగాయని అన్నారు. ఈ జిల్లా సదస్సులో తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు సింగరాపు రమేష్ , జిల్లా నాయకులు పి. ఉపేందర్, సోమ సత్యం, మహేందర్, శనకరయ్య, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత, జిల్లా నాయకులు మబ్బు ఉప్పలయ్య, గడ్డం యాదగిరి, ఆసియా, శ్రీనివాస్, రవి, యాకయ్య, దయాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే..

## వీటిని ఓడిస్తేనే మన బ్రతుకు

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టిన

## జస్టిస్ చంద్ర కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి



**జగిత్యాల నవంబర్ 02 ( ప్రజామంటలు):** బిఆర్ ఎస్, బిజెపి రెండు పార్టీలు ఒక్కటే నని, వాటిని ఓడగొడితేనే మన బ్రతుకు అంటూ జస్టిస్ చంద్ర కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు. గురువారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక అధ్వర్యంలో జాగో తెలంగాణ అంటూ బస్ యాత్ర తో వారంతా జగిత్యాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ లో తెలంగాణ ప్రజలను, ఓటర్లను ఉద్దేశించి వారు మాట్లాడారు. తెలంగాణలో జరిగిన అవినీతి, ఆర్థిక దోపిడీ రాజకీయాలను ఓడిద్దామని వారంతా పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన మోసాలు, దోపిడీ, ప్రజా వ్యతరేక పాలనా విధానాలను వారు కండ్లకు కట్టినట్లుగా ప్రజలకు వివరించారు. తెలంగాణ ఆర్థిక దోపిడి రాజకీయాలకు దూరంగా ఉండాలని మీ ఓటు హక్కు ద్వారా నిస్వార్థమైన నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ చంద్ర కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి



ఆకునూరి మురళి, ప్రొఫెసర్ పద్మజ, హైకోర్టు న్యాయవాది నయనాల గోవర్ధన్, కృష్ణ ప్రసాద్, గాజుల సత్యనారాయణ, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడి సుదర్శన్, చుక్క గంగారెడ్డి, సామాజికవేత్తలు, స్థానిక న్యాయవాదులు, విద్యావంతులు, జెఎసి నాయకులు, తదితరులు, ప్రజలు పాల్గొన్నారు.

# 78 స్థానాలను గెలిచి, మళ్ళీ అధికారంలోకి వస్తున్నాం

## రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**సనత్ నగర్ నవంబర్ 02 (ప్రజామంటలు):** రాష్ట్రంలో 78 స్థానాలలో గెలిచి మళ్ళి అధికారంలోకి వస్తామని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. గురువారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని మోండా డివిజన్ లో గల సాంబమూర్తి నగర్, ఆదయ్య నగర్, గ్యాస్ మండి లలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. టకారా బస్తీలోని శాసనసభ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఇంటికి మంత్రి శ్రీనివాస్ యాదవ్ తన కుమారుడు తలసాని సాయి కిరణ్ యాదవ్ తో కలిసి వెళ్ళి ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారం లో పలువురు పలు వ్యక్తిగత సమస్యలను మంత్రికి విన్నవించగా ఎన్నికల అనంతరం పరిష్కరించే బాధ్యత నాదేనంటూ హామీ ఇచ్చారు. తాను పుట్టి పెరిగిన ఆదయ్య నగర్, సాంబమూర్తి నగర్ లలో ప్రజల అవసరాలు, ఇబ్బందులు తెలుసునని, వాటిని అన్నింటిని పరిష్కరించానని చెప్పారు. గ్యాస్ మండి లో వాలీ బాల్ గ్రౌండ్ అభివృద్ధి, ఆదయ్య నగర్ లో డిజిటల్ లైబ్రరీ నిర్మాణం, రోడ్ల అభివృద్ధి వంటి అనేక పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇంకా కొన్ని చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని, వాటిని కూడా పరిష్కరిస్తామని తెలిపారు. మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, డివిజన్ పార్టీ అద్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, నాగులు, రాములు, ఓదెల సత్యనారాయణ, హన్మంతరావు, జయరాజ్, మధు, ప్రమోద్, మహేష్ యాదవ్, మహేందర్, అశోక్ ఉన్నారు.

# రాజశ్యామల యంత్రపూజలో కేసీఆర్ దంపతులు

## స్వరూపానందేంద్రతో కలిసి యాగశాల చుట్టూ ప్రదక్షిణ

## తెలంగాణ శ్రేయస్సు కోసం యజుర్వేద పండితులచే ఘనస్వస్తి

## నేడు (శుక్రవారం) రాజశ్యామల యాగం పూర్ణాహుతికి ముహూర్తం

తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన రాజశ్యామలా సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం శాస్త్రోక్తంగా కొనసాగుతోంది. ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రమంతా రాజశ్యామల అమ్మవారి మూల మంత్రాలతో మార్మోగుతోంది. వేద మంత్రోచ్చారణల మధ్య యాగం నిర్విఘ్నంగా సాగుతోంది. గురువారం రెండో రోజు యాగశాలలో రాజశ్యామల అమ్మవారు శివకామసుందరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారి అవతారానికి పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు ప్రత్యేక హారతులు ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు రాజశ్యామల యంత్రానికి, సుబ్రహ్మణ్య షడావరణ యంత్రానికి పూజలు చేసారు. పండితులు 11 సార్లు శూలినీ దుర్గ కవచ పారాయణ చేసారు. సర్వ లోక సంరక్షణార్థం ఇంద్ర సూక్త హోమం, నవగ్రహ సూక్త హోమం కూడా నిర్వహించారు. మరోపక్క షడావరణ సహిత మూల మంత్రాలతో సుబ్రహ్మణ్య కవచ యాగం చేపట్టారు. ఉదయాన్నే యాగశాలకు చేరుకున్న కేసీఆర్ దంపతులు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్రలతో కలిసి యాగశాల చుట్టూ ప్రదక్షిణ చేసారు. అనేక ఆధ్యాత్మిక అంశాలపై పండితులతో చర్చించారు. స్వరూపానందేంద్ర స్వామి స్వహస్తాలతో సాగిన రాజశ్యామలా చంద్రమౌళీశ్వరుల నిత్య పీఠార్చనకు హాజరైన కేసీఆర్ దంపతులు తీర్థ ప్రసాదములను స్వీకరించారు. రాష్ట్ర శ్రేయస్సును కాంక్షిస్తూ యజుర్వేద పండితులు ఘనస్వస్తి పలికారు. యాగం ఏర్పాట్లను రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ పర్యవేక్షిస్తుండగా, కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ



కవిత యాగంలో పాల్గొన్నారు

## నేడు (శుక్రవారం) పూర్ణాహుతికి ముహూర్తం ఖరారు:

రాజశ్యామల సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం శుక్రవారంతో ముగుస్తుంది. ఉదయం 11.10 గంటలకు పూర్ణాహుతికి ముహూర్తం నిర్ణయం నిర్ణయించారు. పూర్ణాహుతి సమయంలో పాటించాల్సిన నియమాలపై స్వరూపానందేంద్ర స్వామి పండితులతో చర్చించారు. ఈ యాగంలో మూడు లక్షలకు పైగా రాజశ్యామల అమ్మవారి మూల మంత్రాలను హవనం చేస్తున్నారు. యాగంలో తెలంగాణతో పాటు తమిళనాడు, ఏపీ, కర్నాటక రాష్ట్రాలకు చెందిన 170 మంది ఉద్ధండులైన పండితులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్, బిజెపి పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**జనగామ నవంబర్ 02 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ మండలం ఓబుల్ కేశపురం గ్రామం నుంచి వివిధ పార్టీల నుంచి 50 కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జనగామ మండల ఓబుల్ కేశపురం గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారిలో బైరగొని సతీష్, సవిడబోయిన శ్యామ్, తేలు ఉదయ్, దూసరి ఉదయ్ సాగర్, జిగిరి మహిపాల్, బీమాగానీ సాగర్, కావటి శ్రీనివాస్, ముస్త్యల మహర్షి, యండి రహీమ్, ముస్త్యాల వంశీ, జెరిపోతుల అక్షయ్ కుమార్, కోమల్ల నాగార్జున, ముక్కి సూర్య ప్రకాష్, మంతపూరి రాకేష్, తుర్కపల్లి అరుణ్ కుమార్, కొమ్ము వికాస్, గండు రాకేష్, పిన్నింటి ప్రసాద్, యండి అబ్దుల్ కరీం, యం.డి. బాబా, ముస్త్యల కిరణ్, వార్డు మెంబర్ ముక్క శ్రావణ, మందారం వేణు, తుర్కపల్లి అనిల్, ముస్త్యాల మహేష్, ముక్క కర్ణకార్,ముక్క రాజు, ముక్క జయ ప్రకాష్,ముక్క సాగర్, కోమళ్ళ ప్రవీణ్, ముస్త్యాల కృష్ణ ప్రసాద్, తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బడికె కృష్ణ స్వామి,జెన్నే పల్లి జనార్ధన్ రెడ్డి, కే. మల్లారెడ్డి, ముస్త్యల్ సుదర్శన్, భూపాల్ రెడ్డి, అనిల్, కే.అంజి రెడ్డి, నక్క మల్లేష్, రెడ్డి బోయిన రమేష్, దుసరి ఉప్పలయ్య, జేరిపోతుల శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లి ఎన్నికల నామినేషన్స్ సందర్భంగా పటిష్టమైన బందోబస్తు

## జిల్లా సన్ ప్రీత్ సింగ్

**జగిత్యాల నవంబర్ 02 (ప్రజామంటలు):** నేటి నుండి ప్రారంభమగు అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ పక్రియ సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ అన్నారు. గురువారం జగిత్యాల పట్టణంలోని నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ అధికారులతో క్షేత్ర స్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... నేటి నుండి ప్రారంభమగు అసెంబ్లీ ఎన్నికల నామినేషన్స్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్,కేంద్ర బలగాలతో పటిష్ట భద్రత,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నామినేషన్ ల దాఖలుకు అభ్యర్థితో పాటు 5 గురికి ( 1 o4) కు మాత్రమే అనుమతి ఉంటుందని,ఐదుగురు కంటే ఎక్కువ మందికి లోపలికి పర్మిషన్ లేదు అన్నారు.నామినేషన్ కేంద్రం నుంచి 100 మీటర్ల దూరం వరకు బారికేడ్లు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు సహకారం అందించాలన్నారు. ఎస్పీ వెంట టౌన్ సిఐ నటేశ్ ఉన్నారు.

# ముమ్మురంగా సాగుతున్న శత చండీ యాగం ఏర్పాట్లు

**జగిత్యాల నవంబర్ 02 (ప్రజామంటలు):** జగిత్యాల లోని కరీంనగర్ రోడ్‌లో గల పద్మనాయక కళ్యాణ మండపంలో ఈనెల నాలుగో తారీఖు నుండి 9వ తారీఖు వరకు జగిత్యాలలో జరగబోయే శత చండీ యాగం ఏర్పాట్లు ముమ్మురంగా సాగుతున్నాయి. ఇంత పెద్ద యజ్ఞం నిర్వాహకులు ప్రముఖ పౌరాణిక వేద పండితులు బ్రహ్మశ్రీ తీగుళ్లవిషు శర్మ బాధ్యతలు తన భుజస్కందాలపై వేసుకొని శత చండీయాగం ఏర్పాట్లు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. పనులను వేగవంతంగా నడిపిస్తున్నారు.జగిత్యాల ప్రాంతంలో ఎక్కడ జరగలేదని పట్టణ ప్రజలు అనుకుంటున్నారు. భక్తులు సేవ చేయడానికి మేము అంటే మేమని ముందుకు రావడం ఇక్కడ కనిపిస్తుంది.



# కనికరం లేని కొడుకులకు, కోడళ్ళకు కౌన్సెలింగ్

**జగిత్యాల నవంబర్ 02 (ప్రజామంటలు):** కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు, కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సెలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగోగులు చేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. గురువారం అసోసియేషన్ కార్యాలయంకు ఆ కొడుకులు, కోడళ్లను ఆ తల్లిదండ్రుల అభ్యర్థనపై పిలిపించి వయోవృద్ధుల చట్టంపై అవగాహన కల్పించి, తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే ట్రిబ్యునల్ అధికారి ఆర్డీవో 3 మాసాలకు పైగా జైలు శిక్ష, జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని, మాయ మాటలతో,బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సెలింగ్ చేశారు.జిల్లా కేంద్రానికి చెందిన కంభం లక్ష్మిని ఆమె పెద్ద కుమారుడు పోషించడం లేదని ,పెద్ద కోడలు,చిన్న కోడలు వేధింపులకి గురి చేస్తున్నారని, ధర్మపురి మండల కేంద్రానికి చెంది జగిత్యాల లో అద్దెకు ఉంటున్న తల్లిదండ్రులు బండ నర్సయ్య, సావిత్రిలను జగిత్యాలలోనే వ్యాపారం చేసుకుంటున్న ఇద్దరు కుమారులు, కోడళ్లు వేధింపులకు గురి చేస్తున్నారని, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కు ఫిర్యాదు చేయడంతో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, వి. ప్రకాశ్ రావు, పట్టణ ఆద్యక్షుడు పి. సతీశ్ రాజ్, ఎం.డి.యాకూబ్ తదితరులు ఆ కనికరం లేని కొడుకులు, కోడళ్లకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని,లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని ఒప్పంద పత్రం రాసిచ్చారని జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అస్సోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. ఈ కౌన్సెలింగ్ లో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం.డి. యాకుబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, సతీశ్ రాజ్, కొయ్యడ సత్యనారాయణ, బోబ్బాటి కరుణ, విజయలక్ష్మి, కొడుకులు, కోడళ్లు, తల్లి, తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్టుల ద్వారా సీజింగ్, రిలీజ్ చేసిన (సొమ్ము) కేసుల వివరాల గురించి సమీక్ష



**జనగామ నవంబర్ 02 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, డిస్టిక్ సీజింగ్ కమిటీ సభ్యులతో జిల్లాలో తెలంగాణ శాసనసభ ఎన్నికలు- 2023, నిర్వహణ లో భాగంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల ద్వారా సీజింగ్, రిలీజ్ చేసిన (సొమ్ము) కేసుల వివరాల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటివరకు సుమారు 2 కోట్ల 47 లక్షల రూపాయల విలువగల (48) కేసులు బుక్ చేశామని, అందులో ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం (47) కేసులు పరిష్కరించామన్నారు. మిగతా ఒకటి ఐటీ శాఖ పరిధిలో ఉందని తెలిపారు. పది లక్షలు పైబడిన కేసు వివరాలను ఆదాయపు పన్ను శాఖ కు రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. పట్టుబడిన సొమ్ము వివరాలను (కేసులను) సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, తమ పరిధిలో లేని వాటిని సంబంధిత శాఖలకు పంపాలని సూచించారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారము సీజింగ్ కమిటీ రోజువారి విధుల నివేదికలను పంపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీ సీతారాం, సహాయ ఎన్నికల అధికారిని సుహాసిని, సీజింగ్ కమిటీ సభ్యులు నోడల్ అధికారులు జడ్పీ సీఈవో అనిల్ కుమార్, డిసిఓ రాజేందర్ రెడ్డి, డిటిఓ నరసింహారెడ్డి, కలెక్టరేట్ ఏవో రవీందర్ సంబంధిత సిబ్బంది ఉన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com